వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 30 ఆగస్టు 2025

## క్రీడా పరికరాలు అందజేయడం అభినందనీయం..

సుండుపల్లె, ఆగస్టు 29, ప్రభాతవార్త:



పాఠశాలలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించి క్రీడాభివృద్ధికి సహాయ సహకారాలందించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు షకీరా బేగం పేర్కొన్నారు.మండల కేంద్రమైన సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి అమెరికాలో స్థిరపడ్డ తిమ్మసముద్రం వాసి తాతినేని బాలాజీ నాయుడు పాఠశాల పి డి రాధారాణి వినతి మేరకు 40వేల రూపాయల విలువ చేసే క్రీడాకారుల దుస్తులు, హ్యాండ్ బాల్ క్రీడా పరికరాలను క్రీడా దినోత్సవం సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు పంపిణి చేశారు. పాటశాలలో హాకీ క్రాడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులార్పించారు. ఈ సందర్బంగా ఉధ్యాయులు మాట్లాడుతూ క్రీడాకారులకు క్రీడా దుస్తులు, క్రీడా పరికరాలు ఉచితంగా అందజేయడం దాత దాతృత్వానికి నిదర్శన మన్నారు. క్రీడా దినోత్సవం సందర్బంగా నిర్వహించిన క్రీడాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుని రాధారాణి మెడల్స్ అందజేశారు.

## ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

దువ్వూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరు లోనూ, చుట్టు ప్రక్కల గ్రామాలలోనూ శుక్రవారం వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలను నిర్వహించారు. మండలంలో 130 గణేష్ విగ్రహాలు కొలువు తీరగా వాటిలో శుక్రవారం 60 గణేష్ విగ్రహాలను ఆయా గ్రామాల ప్రజలు నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహాల ఊరేగింపులో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, చెక్కభజనలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ గణేష్ విగ్రహం వద్ద ఉన్న లడ్డూలను వేలం వేశారు. అనంతరం దువ్వూరు గ్రామంలోని విగ్రహాలను రామ్ సాయి నగర్ వద్ద, ఇడమడక, కానగూడూరు గ్రామాల వద్ద ఉన్న విగ్రహాలను ఇడమడక సమీపంలోనూ అలాగే చల్లబసాయి పల్లె సమీపంలోనూ నిమజ్జనం చేశారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ఎస్ఐ వినోద్ కుమార్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అలాగే తాసిల్దార్ సంజీవరెడ్డి పరిశీలించారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

కడప కలెక్టరేట్, ఆగస్టు 29: ప్రభాతవార్త



జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్లో ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు.పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 202327 ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరికి సంబంధించి 4 ట్రాన్స్పోర్ట్ వాహనాల ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ 97.92 లక్షల రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలుపగా.. ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలకు వివిధ రాయితీల కింద రూ.78.68 లక్షల మేర రాయితీల మంజూరు ఆమోదం తెలిపారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఎం శ్రీనివాసమూర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ చిన్నా రావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, డిడిఆర్ఎఫ్ అధికారులు,డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు,ఏపీఐఐసీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సేవ కోసం సీఎం పర్యటన



దోబీ ఘాట్ను పరిశీలిస్తున్న అధికారులు

రాజంపేట, ఆగస్టు29 ప్రభాతవార్త

పేదలకు సేవలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1వ తేదీన రాజంపేట మండలం బోయనపల్లి గ్రామంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. శుక్రవారం కలెక్టర్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, సబ్ కలెక్టర్ భావన, టిడిపి ఇన్చార్జ్ జగన్మోహన్ రాజుతో కలిసి బోయనపల్లి గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి హెలిపాడ్, ప్రజావేదిక, లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. అన్ని ఏర్పాట్లు శనివారం సాయంత్రానికి పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేస్తున్నామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టే విధంగా పథకం సిద్ధం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. సీఎం చేతి వృత్తి కళాకారులతో మాట్లాడతారు. చేనేత కార్మికులతో భేటీ అవుతారు. రజకులతో మాట్లాడుతారు. అందులో భాగంగా బోయినపల్లి దోబీ ఘాటును పరిశీలించారు. కడప రేణిగుంట జాతీయ రహదారి పక్కనే వేద ఫ్లాట్స్ వద్ద హెలిపాడ్ను ఖరారు చేశారు. ప్రజా వేదిక స్థలాన్ని పరిశీలించారు. సీఎం పర్యటనకు సంబంధించి పార్టీ సమావేశానికి ఇతర ఏర్పాట్లను కలెక్టర్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు తో చర్చించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,రాజంపేట అడిషనల్ ఎస్పీ రామ్నాథ్ హెగ్డే, ఆర్ అండ్ బి ఈఈ సహదేవరెడ్డి ,క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాపరాజు, టిడిపి గ్రామీణ, పట్టణ అధ్యక్షులు సుబ్బ నరసయ్య నాయుడు, డిఆర్ఎల్ మణి, మున్సిపల్ కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్, పలువురు అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# హైవే నిర్మాణంలో నిబంధనలకు తూట్లు

గ్రావెల్ బదులుగా చౌడు మట్టి... ప్రజలకు ఇబ్బంది కరంగా బ్రిడ్జిల నిర్మాణం...



బ్రిడ్జి నిర్మాణం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు



లోతు తక్కువతో గుంతలమయంగా బ్రిడ్జి నిర్మాణ పనులు



చౌడుమట్టిని వాడుతున్న వైనం

పులివెందుల,ఆగస్ట్ 29, ప్రభాత వార్త:

బెంగళూరు విజయవాడ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా పులివెందుల చింతల జూటూరు మధ్యలో చేపడుతున్న రోడ్డు బ్రిడ్జిల నిర్మాణంలో కంపెనీ నిబంధనలు తూట్లు పొడుస్తున్నారు అని చింతల జూటూరు గ్రామస్థులు ఆరోపించారు. శుక్రవారం బ్రిడ్జి నిర్మాణం వద్ద చింతల జూటూరు గ్రామస్థులు మీడియాతో మాట్లాడుతూ విజయవాడ నుంచి పులివెందుల అవతలికి దాదాపు 25 కిలోమీటర్లు రోడ్డు హైవే నిర్మాణానికి కంపెనీ టెండర్ తీసుకుందనీ 25 కిలోమీటర్ల హైవే రోడ్డు నిర్మాణానికి దాదాపు 774 కోట్లు టెండర్ దక్కించుకొని ఇక్కడ హైవే నిర్మాణం పనులు చేపట్టారు అని కానీ ఈ చింతలు జూటూరు గ్రామం దగ్గరనుంచి చుట్టుపక్కల పల్లెలకు మరియు పులివెందులకు వెళ్లడానికి ఆరు బ్రిడ్జి నిర్మాణాలు చేపడుతున్నారు అని వీటిని నిబంధనలకు అనుగుణంగా లేకుండా కంపెనీ వాళ్లకి ఇష్టానుసారంగా నిర్మాణం చేపడుతున్నారన్నారు. బ్రిడ్జి వెడల్పు 8 మీటర్లు హైట్ 5 మీటర్లు ఉండగా వాటిని అతిక్రమించి కంపెనీ వారు ఆరు మీటర్లు వెడల్పు 4.4 మీటర్లు ఎత్తు నిర్మాణం చేపడుతున్నారనీ వర్షాలు పడితే రైతులు సాగు చేసిన పంటను తీసుకెళ్లాలన్న బ్రిడ్జి ఎత్తు లేకపోవడంతో సాధ్యం కాదు అని కనీసం బ్రిడ్జి కింద నుంచి బుడ్డశనగ యంత్రం పోవాలి అన్న పోదు అని ఎలా రైతులు వ్యవసాయం చేసుకోవడం సాధ్యం కాదు అన్నారు. రోడ్డు నిర్మాణంలో కచ్చితంగా గ్రావెల్ మట్టినీ వాడాలి అని కాని కంపెనీ నిబంధనలు తుంగలో తొక్కి చవుడు మట్టిని వాడుతున్నారు అని ఇవ్వన్ని చూసి కూడా ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంలో కంపెనీతో లోపాయకర ఒప్పందం చేసుకున్నారేమో అన్న సందేహం కలుగుతోందన్నారు. ఈ విధంగా ఉంటే ప్రజలు ఏ విధంగా ప్రయాణం చేయాలని కంపెనీ వారిని ప్రాజెక్టు డైరెక్టర్ను అడగగా బ్రిడ్జి కింద 4.4 మీటర్ హైట్ ఉన్నదాన్ని గుంతతోగి 4.7 మీటర్లుగా చూపిస్తున్నారు.రోడ్డు నుంచి గుంతలోకి దిగి వెళ్లాలంటే ఏ విధంగా వెళ్లాలనీ వర్షాకాలంలో నీరు నిల్వ ఉంటే ఏ విధంగా ప్రయాణం చేయాలనీ గుంతల్లో నుంచి ప్రయాణం చేయగలమా అని ప్రజలు మండి పడుతున్నారు. రైతులు ప్రయోజనాలు పక్కన పెట్టీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కంపెనీకి ఒత్తాసు పలకడం దారుణమ న్నారు.మాకు బ్రిడ్జి నిర్మాణాలు రోడ్డు నిర్మాణాలు బాగు చేసేంత వరకు మేము ఈ హైవే నిర్మాణాన్ని సాగనివ్వము అని చింతల్ జూటూరు ప్రజలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతల జూటూరు రైతులు,ప్రజలు పాల్గొన్నారు .

## రాజంపేట ను జిల్లా చేయలేదని

# జగన్ను ఎందుకు నిలదీయలేదు?

రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటిపై టిడిపి నేతలు ధ్వజం



విలేకరుల సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం నేతలు

రాజంపేట, ఆగస్టు29 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజంపేటను జిల్లా చేయకుండా రాయచోటి జిల్లా కేంద్రం ప్రకటిస్తే నాడు సీఎం జగన్ ఎందుకు నిలదీయలేక పోయారని, నేడు రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని వైసిపి మున్సిపాలిటీలో తీర్మానం చేయడంపై ఎమ్మెల్యే ఆకేపాటి డ్రామా ఆడుతున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోగీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్. వి.రమణ, రాజంపేట టిడిపి అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు తుపాకుల అశోక్, మాజీ కౌన్సిలర్లుగుగ్గిళ్ళ చంద్రమోళి, మనుబోలు వెంకటేశ్వర్లు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేవూరి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా రాజీనామా చేసి ప్రజల్లోకి రావాలని ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి సవాల్ విసిరారు.రాజంపేట ప్రజలను మభ్య పెట్టవద్దని హితవు పలికారు.వైసీపీ ప్రభుత్వంలో మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానం చేసి అప్పటి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని నిలదీయలేకపోయారా అని ప్రశ్నించారు. రాయచోటి జిల్లా కేంద్రంగా ప్రకటించిన తర్వాత చేసిన తీర్మానం ఏమైందని ప్రశ్నించారు.మాటతప్పను మడమతిప్పను అన్న మాజీ సీఎం రాజంపేటకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.మా నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు 2024లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తారనీ విశ్వాసం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు డ్రామాలు కట్టిపెట్టాలని కోరారు.వైసీపీ నాయకులు ముందు వైసీపీ కి రాజీనామా చేసి జిల్లా కేంద్రం గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో నిద్రపోయి ఆరోజు జడ్పీ చైర్మన్ గా ఉన్న ఆకే పాటీ అమర్నాథరెడ్డి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దగ్గరికి వెళ్లి రాజంపేటలో జిల్లా కేంద్రంగా ప్రకటించండి అని ఎందుకు నిలదీయలేకపోయారని ప్రశ్నించారు.అదే నోళ్ల ఈరోజు మున్సిపల్ కౌన్సిలర్లు అందరూ కలిసి తీర్మానం చేసి రాజంపేట జిల్లా కేంద్రంగా చేయండని చేస్తున్న నాటకాలు ప్రజలను మభ్య పెట్టడం కాక మరి ఏమిటి అని అన్నారు. రాజంపేట ఎమ్మెల్యేగా రాజీనామా చేసి ప్రజల్లోకి రండి, వాస్తవాలు ప్రజలకు తెలియజేసి రాజంపేట అభివృద్ధికి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో అందరం కలిసి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి వినతి పత్రం రూపంలో అందించి రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుదామని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నేతలు రాంనగర్ నరసింహ, తేజాల ఆనంద్, తలిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య టెక్నోలో ఘనంగా తెలుగుబాషా దినోత్సవం

మదనపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త :



విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని మల్లికార్జున సర్కిల్ లో ఉన్న శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం తెలుగుబాషా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి, డీన్లు గోఫినాథ్, నూర్అహ్మద్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఏజిఎం సురేష్, ఆర్ఐ శ్రీదర్లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అన్న శ్రీక్రిష్ణదేవరాయుల మాటలు అక్షర సత్యాలన్నారు. తెలుగు బాషా సంస్కృతిని, సంప్రదాయాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన బాషలో మాట్లాడడం, రాయటంచేత మన సంస్కృతిని సజీవంగా ఉంచుతామని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఆర్ఐ శ్రీదర్ మాట్లాడుతూ మాతృభాషలో ఆలోచించడం మన తెలివిని పెంపొందిస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తెలుగులో మాట్లాడడం వల్ల తీయ్యదనం కనపడుతుందని, తెలుగుబాష మనబడి విద్యార్థులకు బలమైన పునాదన్నారు. అందుకు గౌరవం పెంచుకొని ప్రతిరోజూ తెలుగు మాట్లాడే అలవాటు చేసుకోవాలన్నారు. డీన్లు మాట్లాడుతూ తెలుగు సాహిత్యం, కవులు, గేయాలు, మన సంస్కృతిని ప్రతిభింబిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకొన్నాయి. అనంతరం ప్రిన్సిపాల్కు ఉపాధ్యాయులు కలసి శాలువకప్పి సన్మానం చేశారు. పద్యపఠనం, వ్యాసరచన, వక్తృతన్వ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్యాచ్ ఇన్చార్జ్ వెంకటేష్, ప్రైమరీ, ప్రీప్రైమరీ ఇన్చార్జ్ అనూరాధ, మాలిని, సిద్దిక్ తెలుగు ఉపాధ్యాకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా మాతృభాషా దినోత్సవం

యర్రగుంట్ల ఆగస్టు 29 ప్రభాతవార్త



మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో మాతృభాషా దినోత్సవాన్ని శుక్రవారం గ్రామ పెద్దలు యువకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా రెండో వార్షికోత్సవంగా జరిగిన ఈ వేడుకలలో తొలి తెలుగు శాసనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఏడాది ఆగస్టు 29న అప్పటి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆధ్వర్యంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు స్థానిక ఎమ్మెల్యే చదివిరాల ఆదినారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారని గుర్తుచేసుకున్నారు. కలమల్లను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తారని ప్రకటించడంతో గ్రామ ప్రజల్లో గొప్ప ఆశలు కలిగి ఉండేవారమని, అయితే ఈ ఏడాది అధికారికంగా నిర్వహించేందుకు కలెక్టర్కు వినతిపత్రం సమర్పించినప్పటికీ ఎలాంటి స్పందన రాకపోవడంతో గ్రామస్తులే ప్రతి సంవత్సరం స్వయంగా ఈ వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించినట్లు గ్రామస్తులు వెల్లడించారు. ప్రభుత్వం కూడా పరిపాలనను అధికారికంగా తెలుగులోనే కొనసాగించాలని ఉత్తర్వులను తెలుగులోనే ఇవ్వాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలకు అమ్మ నాన్న అనే మధుర పదాలను నేర్పించాలేగాని మమ్మీ డాడీ అనే పదాలతో భాష విలువలను హరించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు పంతులను గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య ఎంపిటిసి శ్రీనివాసులు సూర్యుడు మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, పోన్న శివయ్య, శంకరయ్య, పంచగల గిరి, సాంబశివుడు సుధాకర్ సుబ్బరాయుడు లక్ష్మీనారాయణ వెంకటసుడు తదితరులు పాల్గొన్నారు.

## వంద మంది కవుల చిత్రాలతో

# ఘనంగా తెలుగు భాష దినోత్సవం



సంబేపల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త

సంబేపల్లి ఆదర్శ పాఠశాలలో 100 మంది కవుల చిత్రాలతో వినూత్నంగా తెలుగు భాష దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవ కార్యక్రమం విద్యార్థులను ఎంతోగా ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ అధ్యాపక బృందం విద్యార్థులకు తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు వందమంది శతక కవుల చిత్రాల ప్రదర్శనతో తెలుగు తల్లికి నీరాజనాల అర్పించారు ఉపాధ్యాయులు తెలుగు భాష గొప్పదనాన్ని గురించి వివరించారు విద్యార్థులు తెలుగు పద్యాలు పాటలు సాంప్రదాయ నృత్యాలతో వందమంది శతకంలో చిత్రాల ప్రదర్శనతో తెలుగు తల్లికి నీరజనాల్లో అర్పించారు అనంతరం జాతీయ క్రీడ దినోత్సవం కూడా నిర్వహించి విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు తెలుగు భాష దినోత్సవం వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు సుశీల ఉపాధ్యాయులు రమణయ్య ప్రసాద్ అధ్యాపక బృందం విద్యార్థులు కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

## విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు అవసరం.

చిట్వేలి, ఆగస్టు 29, ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థి చదువుతోపాటు మానసిక శారీరక రుగ్మతలను దూరం చేసే ఆటలు తప్పనిసరి అని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు అన్నారు. శుక్రవారం మాతృభాష మరియు క్రీడా దినోత్సవాలను పాఠశాలలో నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి మరియు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగు భాష అభివృద్ధికి గిడుగు రామ్మూర్తి చేసిన కృషిని కొనియాడారు. అలాగే భారత దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా చాటిన హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని వారి స్ఫూర్తి అందుకుని క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు తెలియపరిచారు. కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్,తిరుమల విశ్వనాథం, రాజేష్ శేఖర్, పెంచలయ్య, పురుషోత్తం చంద్ర, వెంకటరమన ,రఫీ, చెన్నయ్య, సోఫియా, కళావతి, సుహాసిని, గీతా రాణి, శిల్పకళ, సుజాత, సునీత, మొదల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి భారత క్రీడాకారుల సత్తా చాటిన క్రీడా దిగ్గజం ధ్యాన్ చంద్

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :



స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రం లో శుక్రవారం హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ సామర్థం పట్టుదల ఉంటే మనిషి మహోన్నతుడవుతాడటానికి బ్రాంచీ జీవితం ఒక మంచి ఉదాహరణ అని అన్నారు. ధ్యాన్చంద్ బాల్యంలో తాటి ఆకుకు ఉండే కర్రను తీసుకుని పాత బట్టలను బంతిగా కట్టి సాధన చేయడం ప్రారంభించాడు తన సామర్థ్యానికి మెరుగులు దిద్దుకుంటూ గొప్ప హాకీ క్రీడాకారుడిగా ఎదిగాడు హిట్లర్ వంటి వాళ్ళు డబ్బులు ఆశ చూపిన అమ్ముడుపోని దేశభక్తుడు. వరుసగా మూడు ఒలంపిక్స్ లో మన దేశానికి స్వర్ణ పథకం సాధించాడు 400 గోల్స్ కొట్టి హాకీ మాంత్రికుడు గా పేరు పొందారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవ, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు నడిగడ్డ సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మూల బ్రహ్మానంద రెడ్డికి నివాళు

**పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 29 ప్రభాత వార్త:**
బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల టౌన్ మూల వీధికి చెందిన మూల బ్రహ్మానంద రెడ్డి (టీచర్ మూల రామకృష్ణారెడ్డి సహోదరుడు) గురువారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. వారి పార్థివదేహానికి బద్వేల్ నియోజకవర్గ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల టౌన్ వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బ్రహ్మానందరెడ్డికి నివాళు

**పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:**
గ్రామంలోని మూల వీధికి చెందిన మూలే వీరారెడ్డి కుమారుడు బ్రహ్మానంద రెడ్డి గుండెపోటుతో హఠాత్తుగా చనిపోయారు. విషయం తెలిసిన వెంటనే మాజీ ప్రభుత్వ సలహాలు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి వారి పాత్రిక దేహానికి పూలమాల వేసి. నివాళులు అర్పించారు. ఆ తర్వాత వారి కుటుంబ సభ్యులకు కలిసి మాట్లాడి వారికి మనోధైర్య గా ఉండాలని ఆయన కోరారు. వీరి వెంట వైసిపి నాయకులు రాళ్ళపల్లి నరసింహులు,భయపరెడ్డి ఓబయ్య, ప్రసాద్ లు పాల్గొన్నారు.

## బై బై గణేష్ మహారాజ్

**రామసముద్రం ఆగస్టు 29ప్రభాతవార్త**



మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమల రెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం అంగరంగ వైభవం గా వినాయక నిమర్జనం జరిగింది. మేళతాళాల నడుమ పురవీధుల్లో ఊరేగింపు.మహిళ లు స్వామికి మంగళ హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాల్లో భారతి, హరీష్, భరత్, గణేష్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు . ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై డి. రమేష్ బాబు పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న వినాయక స్వామి వారి నిమిజ్జనం పర్వదినం రోజున సుడిగాలి పర్యటన చేశారు. పోలీస్ సిబ్బంది బందోబస్త్ నిర్వహించారు. సాయంత్రం చెరువులో స్వామి వారిని నిమర్జనం చేశారు. నిమిర్జనానికి విచ్చేసిన భక్తులకు కొండా మరి దామోదర్ రెడ్డి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వైభవంగా వినాయక నిమజ్జనం

**పులివెందుల, ఆగస్ట్ 29, ప్రభాత వార్త:**



పులివెందుల పట్టణంలో వినాయక చవితి సందర్భంగా కొలువు తీరిన ఘన నాథుడు మూడవ రోజు భక్తులు గణేష్ నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని కడప రోడ్డులోని హనుమాన్ నగర్ లో నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తర్వాత లడ్డు వేలం పాట నిర్వహించారు. లడ్డు వేలం పాటలో వలి రూ. 31 వేలకు దక్కించుకున్నారు. అనంతరం డప్పు, వాయిద్యాల మధ్య భారీ భక్త సమూహంతో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం సందర్భంగా బోలో గణేష్ మహారాజ్ కీ జై అంటూ నినాదాలు చేశారు. పట్టణ పరిధిలోని బొగుడుపల్లి సమీపంలో ఉన్న వంకలో నిమజ్జనం చేశారు. అలాగే పట్టణంలోని పలు గణేష్ మహారాజ్ని నిమజ్జనం చేశారు

## ఉల్లాస్‌పై శిక్షణ కార్యక్రమం

**నిమ్మనపల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త**




ఎంపీడీవో కార్యాలయంలో అక్షర ఆంధ్ర (ఉల్లాస్) ఎంపీడీవో ఆధ్వర్యంలో వీటిఎస్ లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో అక్షరాస్యత తరగతులు త్వరగా ప్రారంభించి, ప్రతి రోజు బోధన సాగేలా చూడాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని చెప్పినారు. ఏపియంలను పర్యవేక్షణ చెయ్యాలని కోరినారు. వాచక బోధనతో పాటు, ఫైనాన్సియల్, డిజిటల్, ఫంక్షనల్ లీటరసీ పైన కూడా అవగాహన కల్గించాలని, 2029 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాదించాలి అని వక్కాణించడం జరిగింది. బోధన నిరంతరం సాగాలని సూచించారు. ।దిదీళీ సూపెర్వైజర్ మరియు వెలుగు దిది వయోజనుల విద్య ఆవశ్యకత గురించి చక్కగా వివరించినారు. ఏటిఎం ఏపీవో లు జుగ్బి లకు దిశా నిర్దేశం చేసినారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ స్టాఫ్, ఐసిడిఎస్ సూపెర్వైసోర్స్, పాల్గొన్నారు.

## ఆర్కేవ్యాలీలో భారీ గణపతి ప్రతిష్ట



**వేంపల్లె :ఆగష్టు:29:(ప్రభాత వార్త)**
ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో భారీ గణపతిని ప్రతిష్టించారు. విద్యార్థుల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జంగం ఐక్య సభను విజయవంతం చేయాలి

**కలికిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



కలికిరి మండల కేంద్రంలోని కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో ఉన్న హేమాంబరాచారి కల్యాణ మండపంలో ఈనెల 31వ తేదీ జరగనున్న రాష్ట్ర జంగముల ఐక్యత సభను విజయవంతం చేయాలని జంగమ సంఘం యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి రాయలసీమ జిల్లాల నుంచి, మండలాల నుంచి అధిక సంఖ్యలో జంగమ సోదరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తు టీడీపీ కార్యకర్త మృతి

**కలికిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



కలికిరి పంచాయతీ బీడీ కాలనీలో నివాసం ఉంటున్న నరేష్(40) ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందిన సంఘటన కలికిరి చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. బీడీ కాలనీ నివాసి కె.నరేష్ కలికిరి క్రాస్ రోడ్డులో బార్‌బర్ షాపు పెట్టుకొని జీవిస్తున్నారు. గురువారం తను బహిర్భూమికి వెళ్లి బీడీ కాలనీ సమీపంలో ఉన్న ఉమ్మనేనికుంటలో కాలు జారి ప్రమాదవశాత్తు కుంటలో పడ్డాడు. ఇంటి నుంచి వెళ్లిన నరేష్ రాకపోవడంతో గాలింపు చర్యలు చేపట్టడంతో కుంటలో శవమై నరేష్ తేలడం జరిగింది. కుటుంబ సభ్యులు నరేష్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగ అక్కడ వైద్యులు అప్పటికే నరేష్ మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతుని భార్య సౌమ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ ఆదేశాల మేరకు ఏఎస్సై మాబూసాహెబ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వినాయక నిమజ్జనానికి అధికారులు ప్రత్యేక చర్యలు

**కలికిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. సీఐ అనిల్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్, కలికిరి పంచాయతీ ఈవో అశోక్, హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్‌లు మండలంలో నిమజ్జనం చేసే ప్రాంతాలను సందర్శించారు. కలికిరి పెద్ద చెరువు, పీలేరు రోడ్డు మార్గంలోని ప్రాజెక్టును, కలడక రోడ్డు మార్గంలోని కుంటలను అధికారులు సందర్శించి వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు ర్యాంపులు ఏర్పాటు చేసి విద్యుత్తు సౌకర్యం కల్పించారు. ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ హెడ్‌కానిస్టేబుల్ మునిరత్నం, కానిస్టేబుళ్లు ఎల్.రాజా, కలికిరి పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ విడుదల కావాలని ముస్లింల ప్రార్థనలు

**పీలేరు ఆగస్టు 29 ప్రభాతవార్త :**



తన ప్రమేయం లేని తప్పుడు మద్యం స్కాం కేసులో ఎంపీ మిథున్ రెడ్డి జైలు నుంచి త్వరిగతిన విడుదల కావాలని కోరుతూ నెల్లూరు బారా షహీద్ దర్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం పలువురు ముస్లిం నాయకులు దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ. మిథున్‌రెడ్డి తోపాటు పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులకు, అభిమానుల్లో ఆత్మస్థైర్యం నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా, రాష్ట్ర వైఎస్సార్సీపీ నజీర్, సిరాజ్ భాష కరీముల్లా, అబీద్, కలకడ కాలేషా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంపొందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

**పీలేరు, ఆగస్టు 29 ప్రభాతవార్త:**
మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలని ఆ పాఠశాలల రాష్ట్ర సెక్రటరీ పి. మాధవిలత అన్నారు. శుక్రవారం స్థానిక చిత్తూరు రోడ్డు మార్గంలోని మహాత్మా జ్యోతిబా పూలే జాలికల గురుకుల పాఠశాలను ఆమె సందర్శించారు. పాఠశాలలో మౌలిక వసతులుపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ముఖా ముఖి మాట్లాడుతూ విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలన్నారు. గత ఏడాది పదో తరగతి ఫలితాలు బాగా వచ్చాయని అభినందించారు. ఈ ఏడాది కూడా ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో వసతులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధారాణి, ఉపాధ్యాయులు , విద్యార్థినులు పాల్గొన్నారు.

## దేశ భాషలందు తెలుగు లెస్స

**బ్రహ్మం గారి మఠం ఆగస్టు 29 ప్రభాతవార్త:**




శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం వేడుకలను విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అమ్మకు అమ్మ భాషకు ప్రత్యామ్నాయాలు ఉండవని అమ్మలాంటి కమ్మనైన భాష మన తెలుగు భాష అని తెలుగు భాష ఎంతో ప్రశస్థి ఎంతో ప్రఖ్యాత కలిగిన ప్రాచీనమైన మన తెలుగు భాషను మనమందరం పరిరక్షించుకొని తెలుగు భాషను ఉచ్చరణలో ఉంచుతూ పరిపాలన భాషగా కొనసాగి అధికార భాషగా గుర్తించేలాగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అప్పుడే మన భాషకు విశిష్టత గౌరవం లభిస్తుందని భాషా పరిరక్షణ మన అందరి పైన ఉందని అది మనందరి బాధ్యత కర్తవ్యం అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ముడియం గురు స్వప్న, అధ్యాపకులు శారద బాలసుబ్బయ్య వీరలక్ష్మి,ఉష,రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వరసిద్ధి వినాయక స్వామి వారికళ్యాణోత్సవం

**పెనగలూరు ఆగస్టు 29 ప్రభాతవార్త**



ఘనంగాసిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి కల్యాణోత్సవం అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం ఇండ్లూరు గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయము నందు వినాయక చవితి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నవి ఈ ఉత్సవాల్లో భాగంగా మూడవరోజున సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా శాస్త్రోత్తంగా వేద పండితులు నిర్వహించడం జరిగినది ఈ ఆలయాన్ని భక్తులు రెండవ కాణిపాకంగా విశ్వసిస్తారు అంతటి ప్రాధాన్యత ఉన్న ఈ ఆలయానికి మండల నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు కల్యాణోత్సవం అనంతరం స్వామివారి ఆలయ మాడవీధుల్లో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు ఈ పల్లకి సేవలో గ్రామానికి చెందిన అనేక మంది స్త్రీలు కోలాటం చేయడం జరిగింది అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.

## పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**పెండ్లిమర్రి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కృష్ణచైన్యరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీకి ఎంత మంది రోగులు వస్తున్నారు, గ్రా మాల్లో జ్వరాలు, ఇతర రోగులు ఏమైనా ఉన్నారా అని డా.ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఇతర సౌకర్యాలు తదితర వాటిని గురించి అడిగి తెలుసుకొన్నారు. పీహెచ్‌సీ పరిశుభ్రంగా ఉంచాలని తద్వారానే రోగులకు ఆరోగ్యం ఉంటుందని, తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టి తేవడంతో ఆయన వవెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని సకాలంలో విధులకు హాజరై చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు అనురాధ, మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక విగ్రహాల నిమజ్జనం

**పెండ్లిమర్రి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
మండలంలో శుక్రవారం 3వ రోజు వినాయక విగ్రహాల నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుస్తూ గణపతి బొప్పా మోరియా అంటూ స్వామి వారి ఊరేగింపుతో బయలుదేరి నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని దాసరిపల్లి, ద్వారకానగర్, పగడాలపల్లె, రేపల్లె, తదితర గ్రామాల్లో వినాయ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మధుసూదన్‌రెడ్డి తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## పోలీసు సిబ్బందిపై దాడి నిందితుడు రిమాండ్

**నిమ్మనపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త :**
నిమ్మనపల్లె మండలంలోని దాసరిపేటలోసన ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద డిజేలు, రికార్డింగ్ డ్యాన్సులు ఏర్పాటు చేశారు. దీంతో ఎస్ఐ తిప్పేస్వామి సిబ్బందితో అక్కడికి చేరుకొని అనుమతి లేదని అడ్డుకొన్నారు. పోలీస్‌స్టేషన్‌కు ఉత్సవ కమిటి నిర్వాహకులు కొండప్ప, హేమంత్‌రెడ్డి, ప్రసన్నకుమార్, రాజేష్, నవీన్‌లను పిలిపించి ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సమయంలో నిందితుడు తుపాకుల రోహిత్ కుమార్ పోలీసులతో దురుసుగా ప్రవర్తించి పోలీసులపై దాడికి యత్నించాడని సిఐ సత్యనారాయణ తెలిపారు. దీంతో నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## గణేష్ వేడుకల్లో సినీనటులు



**గాలివీడు, ఆగస్టు 29(ప్రభాతవార్త):**
మండలంలోని బోరెడ్డిగారిపల్లె గణేష్ వేడుకల్లో దూరదర్శిని సినిమా హీరో హీరోయిన్ బొజ్జ సువీక్షిత్ గీతిక రతన్‌లు పాల్గొన్నారు. శుక్రవారం గణేష్ నవరాత్రుల్లో భాగంగా నటుడు సువీక్షిత్ స్వగ్రామం అయిన బోరెడ్డిగారిపల్లెలోని గణేష్ మండపాన్ని సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. సినీ నటీనటులు రావడంతో స్థానిక యువత వారికి బాణసంచాలతో ఘనస్వాగతం పలికారు. యువత సినీ హీరో హీరోయిన్‌లతో కలిసి సెల్ఫీలు దిగి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సహనటులు జెమిని సురేష్, లావణ్యారెడ్డి, తేజ, బాలరాజు, విహాన్ పొన్నం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ఆంధ్ర శిక్షణ కార్యక్రమం

**పెండ్లిమర్రి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఉల్లాస్ (అక్షర ఆంధ్ర) వాలంటీర్ టీచర్లకు మొదటి బ్యాంచ్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా 15-50 సంవత్సరాల వయసు కలిగిన వారికి చదువు నేర్పడం జరుగుతుంది. ఈ ఏడాది 2435 మంది మహిళలకు 380 మంది పురుషులకు ఉల్లాస్ ద్వారా చదువు నేర్పాలని లక్ష్యంగా ఇవ్వడం జరిగింది. అభ్యాసకులను ఎంపిక చేసి వాలంటీర్ టీచర్లను ఎంపిక ప్రక్రియ పూర్తయింది. శనివారం 2వ బ్యాంచ్‌కు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ ప్రసాద్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో గంగులయ్య, ఎంఈవో-2 కృష్ణ నాయక్, ఏపీవో ఓబులమ్మ, మొయిళ్లకాల్వ పంచాయతీ కార్యదర్శి జింకా శివయ్య, వెలుగు ఏపీఎం బాలస్వామి, వెలుగు సీసీలు వీఓఏలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అల్లాడుపల్లెలో గణేష్ నిమజ్జన ఉత్సవం

**చాపాడు, ఆగస్టు 29 , ప్రభాత వార్త:**



మండల పరిధిలోని అల్లాడుపల్లె గ్రామంలో పెరుగు వీరనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం జరిగింది. గ్రామంలో రెండు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన ఉత్సవాలు అనంతరం శుక్రవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. బ్యాండ్ వాయిద్యాలతో పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ, యువత కేరింతలు కొట్టుతూ రంగులు చల్లుకుంటూ ఎంతో వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా గ్రామస్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం సమీపంలోని కుందూనదిలో గణేష్ నిమజ్జనం చేశారు.

## ఆరుగురి ప్రాణాలు బలిగొన్న డ్రైవర్‌కు నాలుగున్నర సంవత్సరాలు జైలు శిక్ష

**రాజంపేట, ఆగస్టు29 ప్రభాతవార్త**
ఆరుగురి ప్రాణాలు తీసిన సిమెంట్ ట్యాంకర్ డ్రైవర్‌కు నాలుగున్నర సంవత్సరాల ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ రాజంపేట మూడవ అదనపు జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. శుక్రవారం రాజంపేట 3వ అదనపు జడ్జి శ్రీ ఎస్. ప్రవీణ్ కుమార్ ఆర్టీసీ బస్సు ను ఢీకొట్టిన ముద్దాయికి నాలుగు సంవత్సరాల ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.ఈ ప్రమాదంలో 6 మంది ప్రయాణికులు మృతి చెందగా, 29 మందికి గాయాలు అయ్యాయి.2023 జూలై 22న రాజంపేట వైపు నుండి టి ఎన్ 12 ఏ డబ్ల్యు 6888 నంబరు గల సిమెంట్ ట్యాంకర్ తో తమిళనాడుకు చెందిన మహదేవ మద్యం సేవించి నడిపి, చిన్న ఓరంపాడు సమీపంలో ఏపీ04 జెడ్ 0181 నంబరు ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో 6 మంది అక్కడికక్కడే మృతి చెందగా, 29 మందికి గాయాలు అయ్యాయి. కేసు వాదోపవాదాలు జరిగాయి.కేసు వాదనలో రాజంపేట పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిజాం జాని బలంగా వాదించారు. నేరం రోజు కావడంతో కోర్టు నిందితునికి జైలు శిక్ష విధించింది. ఈ తీర్పు యాక్సిడెంట్ చేసి ప్రాణాలు తీసే వారికి గుణపాఠం కావాలని ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర జిల్లా ఏర్పాటు చేయాలి

**బద్వేలు అర్బన్, ఆగస్టు 29, ప్రభాత వార్త**
శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ప్రత్యేక జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో భారీగా ప్రజలు,పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు మానవహారంగా ఏర్పడి "బ్రహ్మంగారి జిల్లా" కావాలని నినదించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు అడ్వకేట్ బ్రహ్మా రెడ్డి మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన మరియు నూతన జిల్లాల ఏర్పాటు క్రమంలో ముఖ్యమంత్రి మరియు ఎన్‌డిఏ ప్రభుత్వము తప్పనిసరిగా ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు ప్రయోజనాలు నేపథ్యంలో పరిపాలన సౌలభ్యం కొరకు బద్వేలు ,మైదుకూరు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, ఈ ప్రాంతాలకు అతి చేరువలో ఉన్న ఉదయగిరి ,ఆత్మకూరు నియోజకవర్గాలను ఏకీకరణ చేయాలన్నారు. వైసిపి నాయకులు నల్లేరు.విశ్వనాథరెడ్డి, బి.సి చైతన్య సమితి అధ్యక్షులు రమణ మాట్లాడుతూ బద్వే లు ప్రాంతమును వీరబ్రహ్మేంద్రస్వామి పేరుతో జిల్లా కేంద్రముగా చేసి రైలు సౌకర్యం కల్పించడం వల్ల రాష్ట్రానికి వ్యాపార రాజధాని కాగలదన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు,ప్రత్యేక జిల్లా సమితి ప్రచార కార్యదర్శి కా వేటి .రమేష్ యాదవ్ మాట్లాడుతూబద్దెన ,మొల్లమాంబ వంటి కవుల పుట్టి నిల్లు అని,"బ్రహ్మం సాగర్" ద్వారా స్వర్గీయ.ఎన్ టి రామారావు చరిత్రలో నిలిచిపోయారన్నారు, అలాగే చంద్రబాబు బద్వేలును జిల్లాగా చేసి వైద్యము, విద్య, రవాణా, రెవిన్యూ ,మరియు పరిపాలన సౌలభ్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులో ఉండేలా చేయించాలన్నారు. సాధన సమితి ప్రధాన కార్యదర్శి చంద్ర ఓబుల్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్,కత్తి బ్రహ్మయ్య, బిజెపి నా యకులు పెద్దిరెడ్డి.సతీష్ రెడ్డి,పట్టణాధ్యక్షుడు ధర్మిశెట్టి. వెంకటసుబ్బయ్య, దళి త నాయకులు ముండ్ల పాటి.పిచ్చయ్య, కేశవయ్య, ప్రసాద్, బి.ఎస్.పి కన్వీనర్ గౌస్ పీర్, ఆర్యవైశ్య వర్తక సంఘం ప్రెసిడెంట్ కొండపల్లి చిన్న సుబ్బారావు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జిల్లా సాధన సమితి ముఖ్య బాధ్యులు మరియు కార్యవర్గ సభ్యులు ప్రజా ప్రతినిధులు వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల బాధ్యులు రిటైర్డ్ ఇరిగేషన్ ఎస్ఇ ధనుంజయ , ప్రైవేటు పాఠశాలల సంఘ సభ్యులు రామసుబ్బారెడ్డి, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో 1,41000



**బద్వేల్ అర్బన్ ఆగష్టు 29 ప్రభాతవార్త :**
స్వామివారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న జిల్లెల వెంకట్ వినాయక చవితి పురస్కరించుకొని బద్వేల్ నియోజకవర్గం గానుగపెంట గ్రామపంచాయతీ యనమల నాగాయపల్లె గ్రామంలో మూడు రోజులు పాటు వినాయకుని వద్ద ఉంచిన లడ్డు ప్రసాదాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు వేలంపాట వేగా ఒకరికొకరు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకోవాలనే ఉద్దేశంతో జిల్లెల్ల వెంకట్ అనే యువకుడు 1,41,000 తో స్వామివారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు, వారికి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు

## లడ్డు ప్రసాదాలను సొంతం చేసుకున్న...



**బద్వేల్ అర్బన్ ఆగష్టు 29 ప్రభాతవార్త :**
వినాయక చవితి పురస్కరించుకొని స్వామివారి వద్ద మూడు రోజులు పాటు ఉంచిన లడ్డు ప్రసాదాన్ని శివానగర్ రామాలయం వద్ద 22,000 అలాగే సిద్ధవటం రోడ్ త్యాగరాజు కాలనీ స్పటిక లింగం శివాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద ఉంచిన లడ్డు ప్రసాదాన్ని 50,000/ వేల తో రెండు లడ్డు ప్రసాదాలను రామనబోయిన మురళి యాదవ్ గారి తండ్రి పుల్లయ్య కుటుంబ సభ్యులు స్వంతం చేసుకున్నారు, వారికి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ప్రత్యేక బ్యాండ్ మేళతాళాలతో సాగి పంపారు, ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లడ్డు సొంతం చేసుకున్న మన్యం శంకర్ రెడ్డి

**బద్వేల్ అర్బన్ ఆగష్టు 29 ప్రభాతవార్త :**



తెలుగు గంగ రోడ్డులో నారాయణ స్కూల్ దగ్గర నిర్వహించిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవాలు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. భక్తుల పాల్గొనికతో గణపతి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా స్వామివారి వద్ద ఉంచిన లడ్డు వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందులో మణ్యం శంకర్ రెడ్డి అధిక ధరకి, 1,89,000/ లడ్డును కైవసం చేసుకున్నారు. గణపతి బప్ప మోరియా నినాదాలతో ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి.

## కోమటిపల్లెలో గుట్ట బాబు పూజలు

**సుండపల్లె, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



మండల పరిధిలో ని చిన్నగొల్లపల్లె పంచాయతీ కోమటి పల్లె లో ఏర్పాటు చేసిన వినాయక స్వామిని టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్, కోడూరు అబ్జర్వర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు(గుట్ట బాబు)దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆయన శుక్రవారం వినాయక స్వామి వారిని దర్శించుకోగా గ్రామ యువకులు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ నాయుడు మాట్లాడుతూ వినాయక స్వామి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలని ఆ వినాయకుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటికే సుబ్బారామప్ప నాయుడు, మాజీ సర్పంచ్ పల్లా పెంచలయ్య, పల్లా పెద్ద వెంకటసుబ్బయ్య, పల్లా వెంకటసుబ్బయ్య, టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట నియోజకవర్గ కమిటీ మెంబెర్ గురిగింజకుంట రెడ్డి మల్లప్పానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని మంటపాన్ని దర్శించుకున్న పాటూరి



**చిట్వేలి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
స్థానిక మండల పరిధిలోని కే యస్ అగ్రహారం హరిజనవాడ గ్రామస్తుల ఆహ్వానం మేరకు టిడిపి నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ పాటూరు శ్రీని వాసులు రెడ్డి శుక్రవారం వినాయకుని మంటపాన్ని దర్శించుకున్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తన సహకారం ఎప్పుడూ ఉం టుందని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుబ్రహ్మ ణ్యం రెడ్డి కె.యస్ అగ్రహారం సర్పంచ్ చేతిపట్టు ప్రసాద్ రెడ్డి , మాజీ సర్పంచ్ పెంచల్ రెడ్డి, నాగిరెడ్డి కరుణాకర్ రెడ్డి మరియు పెయింట్ కాం ట్రాక్టర్ అలిశెట్టి పెంచలయ్య మరియు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయప్రదం చేయాలి

**సిద్దవటం ఆగస్టు 29 ప్రభాతవార్త**
సిద్ధవటం ఎగువపేట ఫత్తుమియ్య మస్జిద్ నందు జరిగే ఉర్సు మరియు మీలాద్ ఉన్ నబి ఆసార్ ఏ షరీఫ్ ఉత్సవాలను కడప జిల్లా ప్రజలు జయప్రదం చేయాలని ముత్తవలి సయ్యద్ అబ్దుల్ అజీజ్ ఖాద్రి తెలిపారు. సెప్టెంబర్ 2వ తేది మంగళవారం గంధం, 3వ తేదిన బుధవారం ఉరుసు మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి ప్రతి ఏడాది మాదిరిగానే విరివిగా వేలాది భక్తులు మరియు మత పెద్దలు తరలివస్తారన్నారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATIOR MEDCHAL- MALKAJGIRI DIST AT: MEDCHAL.**
**A.C.P. NO : 794 OF 2024**
Between
**KAPIL CHITS (HYD) PVT. LTD.**
KSET07P-50, SUCHITRA X ROAD-2 Branch, **...DISPUTANT**
**AND**
**Mr. J. VEERA PRASAD & OTHERS** **...OPPONENTS**
To
**1. Mr. JUTURU VEERA PRASAD,** S/o. BALA VEERAIAH, AGED ABOUT 43 YEARS, Occ: BUSINESS, M/s. SREE VEERABRAHMENDRA MEDICAL AND FANCY STORES, YSR DIST, AP, R/o. D.NO. 7-296-2, SWAMY NIVASA VEEDHI, BRAMMAMGARI MATAM MANDALAM, KADAPA DIST, ANDHRAPRADESH.
**2. Mr. SURASURA SREENIVASULU,** S/o. S. SOMANNA, AGED ABOUT 54 YEARS, Occ: LIBRARIAN, EMP CODE. 4110533, GOVT OF ANDHRAPRADESH, SOCIAL WELFARE RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS SOCIETY, ALLAGADDA, NANDYAL DIST, R/o. D.NO. 28-834-42, NIVARTHI NAGAR, NANDYAL MANDALAM, KURNOOL DIST, ANDHRAPRADESH.
**3. Mr. KARAKAMPADU SUBBAIAH,** S/o. S. SOMANNA, AGED ABOUT 42 YEARS, Occ: COMPOUNDER, PAY ROLL NO. 1215964, DEPT OF AYUSH, GOVT OF ANDHRA PRADESH, GOVT AYURVEDIC DISPENSARY, MYDUKUR, YSR DIST, R/o. D.NO. 2-55, B.C COLONY, EGGUVAPETA, GUNDLAMULA, KADAPA DIST, ANDHRA PRADESH.
**4. Mr. ANKIREDDYPALLI OBULA REDDY,** S/o. A. OBULA REDDY, AGED ABOUT 43 YEARS, Occ: TECHNIAL ASSISTANT, HRMS ID. 1058441, CFMS ID. 14397928, DEPT OF WATER RESOUCES, GOVT OF PRADESH, HLC COLONY, ANANTHAPURAM, R/o. D.NO. 7229-6, MYDHUKUR ROAD, B.MATTAM MANDALAM, KADAPA DIST, ANDHRAPRADESH.
**5. Mr. JUTURU BALA VEERAIAH,** S/o. J. BALA VEERAIAH, AGED ABOUT 54 YEARS, Occ: LEADING HAND, HRMS ID. 5040119, CFMS ID. 14939397, APSRTC GOVT OF ANDHRAPRADESH, MYDUKURU, R/o. D.NO. 7-327, VEERANARAYANAPURAM, B.MATTAM MANDALAM, KADAPA DIST, ANDHRAPRADESH.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of **Rs.4,50,433/-**. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the **07-10-2025 at 1:00 PM** failing which the matter will be decided exparte in accordance with law.
By order of the court.
**J. SRINIVAS REDDY**
**Advocate**
Hyderabad

## గానుగపెంటకు తెలుగు భాషా పురస్కారం

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :



మాతృభాషా దినోత్సవ సందర్భంగా భారత రాష్ట్రప తి అవార్డు గ్రహీత,విద్వాన్ గానుగపెంట హనుమంతరా వుకు గిడుగు రామ్మూర్తి పం తులు భాషా పురస్కారాన్ని ప్రొద్దుటూరులోని సాహిత్య కళాభారతి సంస్థ అందజేసిం ది. గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా శుక్రవారం ప్రొద్దు టూరు మున్సిపల్ పార్కులో తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలవేసి మా తెలుగు తల్లికి మల్లెపూదండ అంటూ భాషాభిమానులు మాతృభాషా దినో త్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పా ల్గొన్న మెట్టుపల్లి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు వి ద్వాన్ గానుగపెంట హనుమంతరావు చేసిన భాష సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాహిత్య కళాభారతి కార్యదర్శి జింకా సుబ్రమణ్యం మాట్లాడు తూ ప్రభుత్వంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తెలుగు భాష పట్ల మమకా రాన్ని పెంచుకొని మాతృ భాషను ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ చిన్న కళావతి, డాక్టర్ సిప సాధు గోపాలకృష్ణ ఆరవేటి రాజా, డాక్టర్ ప్రభు కుమార్, మద్దిలేటి, డాక్టర్ సుబ్బరాయుడు, చంద్రశేఖర్ కాలే దేవానం ద్, సహ దేవుడు,చాడ ముని శేఖర్ రెడ్డి మైదుకూరుకు చెందిన అధ్యాపకుడు రవి కళ్యాణ్ అధిక సంఖ్యలో భాషాభిమానులు పాల్గొన్నారు.

## అంతిమ సేవలకు మేం సిద్ధం

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త :



ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఎద్దుల రెడ్డెప్ప అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చే యడానికి బందువులు ఎవరు రాకపోవ దంతో 1వ పట్టణ పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యూ ఫౌండేషన్ టౌన్ ప్రె సిడెంట్ సుబహాన్‌ను సంప్రదించగా వా రు స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో అంతిమ సంస్కరణలు నిర్వ హించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమా నికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసి డెంట్ సుబహాన్,కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు,మైకేల్ బా బు,ప్రసన్న కుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జై జై ఓ బొజ్జ గణపయ్య



లక్కిరెడ్డిపల్లి; ఆగస్టు 29, ప్రభాతవార్త

మండలంలోని వాడవాడలా ఓ బజ్జ గణపయ్య దర్శనమిస్తున్నారు మండ లంలో అధిక సంఖ్యలో విగ్రహాలు ఏర్పాటు చేశారు లక్కిరెడ్డిపల్లి లో మూడు రోడ్లు కూడలి బాలాజీ నగర్ వినాయక నగర్ టీచర్స్ కాలనీ 12 అడుగుల వి గ్రహాలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు టిడిపి మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి భక్తులు పాల్గొని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు భక్తులకు అన్నదానం ప్రసాదాలు పెట్టారు కొన్ని గ్రామాలలో మూడో రోజు కావడంతో నిమజ్జనాలు కూడా ఘనంగా నిర్వహించారు.

## వినాయక చవితి మూడవరోజు నిమగ్నం

కాశినాయన ఆగష్టు 29 ప్రభాతవార్త :



మండలంలోని వారికుంట్లలో వినాయకుని ల డ్డు వేలంపాట వేయడం జరిగింది ఇందులో వినా యక లడ్డు వేలంపాటలో బొయిళ్ల రవీంద్రారెడ్డి 28000/పాట పాడడం జరిగింది. ఈ మూడు రోజులు ప్రజలు భక్తులు ఆయా రంగంలో అం దరు కలిసి భయభక్తులతో వినాయకుని పూజిం చడం జరిగింది తదుపరి మూడో రోజున నిమ గ్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కా ర్యకర్తలు పెద్దలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## భాషలో బలం క్రీడలో శక్తి



సిద్ధవటం ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండలం 11 పటాలము లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈరోజు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ మరియు వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ క్రీడా దినో త్సవం మరియు తెలుగు భాష దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమీర్ బాష మాట్లాడుతూ క్రీడల వల్ల కలిగే లాభాలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. అలాగే తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని గురించి కూడా వివరించారు. వ్యాయామ ఉపాధ్యాయులు సిరాజుల్లా మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు జ్ఞాపకార్థం ఈరోజు జాతీయ క్రీడా ది నోత్సవం జరుపుకుంటున్నామన్నారు. తెలుగును వాడుక భాషలోకి తెచ్చిన మ హనీయుడు గిడుగు రామ్మూర్తి అని,వాడుకు భాష సజీవమని, ప్రజల భాషా అని తెలుగు ఉపాధ్యాయులు శ్రీ నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సమీర్ బాష, ఉపాధ్యాయులు యూనస్, రవిశంకర్, సిరాజుల్లా, నరసింహులు, రమణయ్య, షేక్ మౌలాలి, చంద్ర శేఖర్ , మాధవి లత, రా జమ్మ, పరమేశ్వరి, సునీత సుమతి,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ సుడిగాలి పర్యటన

తంబళ్లపల్లె ఆగస్టు 29 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో థామస్ రాజులు సుడిగాలి పర్యటన చేశారు. శుక్రవారం స్వా మిత్ర కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ గోపి దిన్నె హై స్కూల్ లో మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థుల విద్యా విధా నంపై ఆరా తీసి సత్ఫలితాలకు అధ్యాపకులు కృషి చేయాలన్నారు. అనం తరం అంగన్వాడి సెంటర్ల లో తనిఖీలు నిర్వహించి చిన్నారుల హాజరు వారి కిస్తున్న పౌష్టికాహారం, మెనూ పై కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. తదు పరి పక్కా గృహాల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులు ప్రభుత్వం అంది స్తున్న రాయితీ సొమ్ముతో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ నిర్వహణలో తడి పొడి చెత్త సేకరణ ఎరువు తయారీ కొనసా గించాలన్నారు. సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయి పర్యటనలతో సమస్యలు గుర్తించి పరిష్కరించాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ నాగ సుబ్బరాయుడు, హౌసింగ్ ఏఈ సుజాత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బిందు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## స్టార్టప్ డేటా పూర్తి చేయాలి

తంబళ్లపల్లె ఆగస్టు 29 ప్రభాతవార్త ః



మండలంలోని సంఘ మిత్రలు మహిళా సం ఘాల సభ్యుల వివరా లను స్టార్టప్ డేటాలో పొందుపరచాలని ఏటీ ఎం గంగాధర్ సూచిం చారు. శుక్రవారం సంఘ మిత్రలతో జరిగిన సమీ క్షలో ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు సంబంధించిన పూర్తి సమా చారాన్ని నిర్దేశిత సమయానికి డేటా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ అర్హతలు ఉన్న సంఘాల పేర్లను వివరించారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణ సౌకర్యం కల్పించడానికి సహకరిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా మహిళా సంఘాలకు అందిస్తున్న పలు రకాల రుణాల సద్వినియోగం పై సంఘ మిత్రలకు వివరించారు. ఈ సమీక్షలో సీసీలు కత్తి నరసింహులు, రమణ, భాష, ఆదిలక్ష్మి మండలంలోని సంఘ మిత్రలు పాల్గొన్నారు.

## బాలున్ని ఢీకొన్న బైకు

మదనపల్లెక్రైమ్, ఆగష్టు 29 ప్రభాతవార్త.

గణేషుని మంటపం వద్ద నిలబడి ఉన్న బాలున్ని బైక్ ఢీ కొట్టడంతో తీవ్రం గా గాయపడ్డాడు. ఘటనపై బాలుని కుటుంబీకులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లె మండలం నిమ్మనపల్లె రోడ్డు, బసినికొండ పం చాయతీ కార్యాలయం సమీపంలో ప్రజలు వినాయక చవితి పర్వదినం సం దర్భంగా వినాయకుడి మంటపాన్ని ఏర్పాటు చేశారు. వినాయకుని మండపం వద్ద స్థానిక ప్రజలు గురువారం రాత్రి భజనలు చేస్తుండగా గంగాధర్ కుమా రుడు అజయ్ కుమార్ (10) అక్కడికి వచ్చి వినాయకుడి విగ్రహం సమీపంలో నిలబడ్డాడు. అదే సమయంలో ఓ గుర్తు తెలియని ద్విచక్ర వాహనం పెద్దగా శబ్దం చేస్తూ అతి వేగంగా వచ్చి బాలున్ని ఢీకొట్టి వెళ్ళిపోయింది. ఈ ప్రమా దంలో తీవ్రంగా గాయపడ్డ బాలున్ని స్థానికుల సాయంతో కుటుంబీకులు స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రి తరలించారు. చికిత్స అనంతరం పరిస్థితి విష మించడంతో డాక్టర్లు తిరుపతికి రుయాకు రేఫర్ చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బస్సు ఢీకొని రైతు మృతి

మదనపల్లెక్రైమ్, ఆగష్టు 29 ప్రభాతవార్త.

బస్సు ఢీకొనడంతో రైతు మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం తం బళ్లపల్లె మండలంలో జరిగింది. ఎస్ఐ ఉమా మహేశ్వర్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కుక్కరాజుపల్లెకు చెందిన రైతు శ్రీని వాసులురెడ్డి (50) ద్విచక్రవాహనంలో కోటకొండకు బయల్దేరాడు. ఇదే సమ యంలో తంబళ్లపల్లె వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రైతును కుటుంబ సభ్యులు హుటాహుటిన మదనపల్లె జిల్లా ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతను మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యమా?ప్రభుత్వ వైఫల్యమా?

యర్రగుంట్ల ఆగస్టు 29 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డు, ప్రకాష్ నగర్ లోని ప్రైమరీ పాఠశాల వెళ్లే దారి చిన్నపాటి వర్షానికి పూర్తిగా బురద నీ టితో నిండి నడవడానికి కూడా వీలులేని స్థితిలో ఉన్న రోడ్లు వేయమని గత రెండు సంవత్సరాలుగా విన్నవించుకుంటూ అర్జీ లు ఇచ్చి కౌన్సిల్ సమావేశాలలో తెలియ జెప్పి పలుమార్లు ఎజెండాలో పొందుపరిచి నప్పటికీ, అధికారులు మున్సిపల్ కమి షనర్ వచ్చి రోడ్లను పరిశీలించారని శుక్ర వారం జమ్మలమడుగు నియోజకవర్గ వైయస్సార్సీపి క్రిస్టియన్ మైనార్టీ అధ్య క్షులు మోపూరి ప్రశాంత్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. మాట్లాడుతూ ము న్సిపాలిటీలో మూడు కోట్ల వరకు సిసి రోడ్లు పనులు జరుగుతున్నాయని కానీ ఎస్సీ కాలనీ అయినటువంటి ప్రకాష్ నగర్‌లో మాత్రం ఎటువంటి రోడ్లు పను లు జరగలేదన్నారు. ఎందుకు కారణం అధికారుల నిర్లక్ష్యమా ప్రభుత్వ వైఫ ల్యం లేదంటే ఎస్సీ ప్రజల మీద ఉన్న చిన్నచూపు చులకన భావమా అని ప్ర శ్నించారు. ఇప్పటికైనా అధికార ప్రభుత్వం అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపగలరని కోరారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



యర్రగుంట్ల ఆగస్టు 29 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలనందు తెలుగు భాషా దినోత్సవ వేడుకలు శుక్రవారం హెడ్మాస్టర్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబ డ్డాయి. హెడ్మాస్టర్ రామాంజనేయరెడ్డి గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు తెలుగు భాషా గొప్పదనం, పరిరక్షణ ముఖ్యతను వివరించేలా ప్రసంగాలు, వక్తృత్వ పోటీలు, పద్యాలా పన, నాటికలు నిర్వహించబడ్డాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమ తులు పంపిణీ చేశారు. ఈ స్థాయిలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ వేడుకలు విద్యార్థుల్లో తెలుగు సాహిత్యాన్ని, భాషాభిమానాన్ని అలుపు లేకుం డా పెంపొందించేవిగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు వెం కట ప్రసాద్, ఉపాధ్యాయులు చాంద్ బాషా, రామాంజనేయ రెడ్డి, సునీత, వి క్టోరియా రాణి, రవీంద్రా రెడ్డి, చంద్ర ఓబులరెడ్డి, ప్రమీల పాల్గొన్నారు

## విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మదనపల్లి క్రైమ్ ఆగస్టు 29 ప్రభాతవార్త.



దీర్ఘకాలంగా విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని ఆం ధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ కాం ట్రాక్ట్ అసోసియేషన్ జి. 3045 రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మ దనపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ జిల్లా జా యింట్ సెక్రటరీ వి. లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సు ధాకర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ లేబర్ (రెగ్యులేషన్ అబోలిషన్) యాక్ట్ 1970 ప్రకారం శాశ్వత అవసరాల పనుల్లో కాంట్రాక్టు సిస్టం కొనసాగించరాదని, అలా కొనసాగించిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉం దన్నారు. సుప్రీంకోర్టు 2016 సమాన పనికి సమాన వేతనం అమలు చేయా లని స్పష్టం చేసిన తమ ఉద్యోగులకు అమలు కాలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2021 న దశాబ్దాలుగా పనిచేస్తున్న విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని వ్యాఖ్యానించిందన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి అధ్యక్షుడు యశ్వంత్, సెక్రటరీ రాజకుమార్, కలికిరి డివిజన్ అధ్యక్షులు భాస్కర, 400 కెవి సబ్ స్టేషన్ అధ్యక్షులు కళ్యాణ్, జిల్లా నాయకులు చంద్ర, యుగంధర్, నాయకులు రాజు, కేవీర్,వేణు,సాంబా, కిరణ్, జనార్దన్, పెద్ద ఎత్తున కార్మికు లు పాల్గొనడం జరిగింది.

## నూతన వీఆర్ఓలు బాధ్యతలు స్వీకరణ

గాలివీడు, ఆగస్టు 29(ప్రభాతవార్త):

మండలంలోని పలు గ్రామాలకు నూతన వీఆర్ఓలుగా బాధ్యతలు చేప ట్టారు. వెంకటయ్య (కొర్లకుంట), గంగాధర్ (గోపనపల్లె), సుబ్బారాయుడు (అరవీడు), హేమలత (పూలికుంట), గ్రామాలకు బదిలీపై వచ్చారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ తమకు కేటాయించిన గ్రామాల్లో ప్రజలకు ని త్యం అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## కౌన్సిల్ సమావేశం నిర్వహణలో కమిషనర్ ఆంతర్యమేమి

మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ ఛైర్మన్ ఖాజా



ప్రొద్దుటూరు, ఆగష్టు 29, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రతినెల నిర్వహించాలని ము న్సిపల్ చట్టం ఒక వైపు చెబుతుండగా చైర్ పర్సన్ స్వయంగా నిఖితపూ ర్వకంగా సమావేశం నిర్వహించాలని కోరినా మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి ఈనెల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంలో ఆంత ర్యం ఏమిటో స్పష్టం చేయాలని మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మి దేవి నాగరాజు కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఛైర్మ న్ ఛాంబర్‌లో ఆమె మాట్లాడుతూ ఆగస్టు నెల నిర్వహించాల్సిన మున్సిపల్ సమావేశంకు సంబంధించిన అంశాలను ఈనెల 20 లోపుగా తయారుచేసి త నకు పంపించాలని కమిషనర్ కోరినట్లు ఆమె తెలిపారు. అందులో భాగంగా 18వ తేదీన మున్సిపల్ సమావేశానికి సంబంధించిన ప్రేవెంబల్స్ తయారు చేసి తనకు పంపించాలని మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆ దేశించారని తెలిపారు. కానీ ఇప్పటివరకు మున్సిపల్ సమావేశానికి సంబం ధించిన అంశాలు కానీ చర్యలు గానీ తీసుకోకపోవడం మున్సిపల్ కమిషనర్ అలసత్వం స్పష్టమవుతుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖా జా మాట్లాడుతూ 29 వ తేదీకి కూడా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఎప్పు డు నిర్వహిస్తారనే అంశం పై స్పష్టత లేదని, కనీసం కమిషనర్ ఇంతవరకూ అజెండా కూడా రూపొందించలేదని వివరించారు. ఈ విషయమై చైర్ పర్సన్ లక్ష్మీదేవి స్వయంగా ఫోన్ చేసినా మున్సిపల్ కమిషనర్ స్పందించకపోవడం దారుణం అన్నారు. ఈ అంశంపై తాము మున్సిపల్ ఆర్డీకి జిల్లా కలెక్టర్కు సీఎంవోకు ఫిర్యాదు చేస్తామని అక్కడ కూడా న్యాయం జరగకపోతే న్యాయ స్థానలను ఆశ్రయించి న్యాయపోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు పాతకోట బంగారుమునిరెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, మన్నె సత్యం, గరిశపాటి లక్ష్మిదేవి, పా తకోట మునివంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడు లడ్డు వేలం పాట 56 వేలు

బ్రహ్మంగారిమఠం ఆగష్టు 29, ప్రభాతవార్త



మండలంలోని సోమిరెడ్డి పల్లి గ్రామంలో వెలసిన వి నాయకుడికి ప్రాథమిక స హకార సంఘం అధ్యక్షుడు యల్లటూర్ సాంబశివారెడ్డి దంపతులు పూజలు నిర్వ హించారు, అలాగే మూడు రోజుల నుండి పూజలు అం దుకుననటువంటి వినాయకుడు లడ్డును వేలం పాట ద్వారా పోంచరెడ్డి మంగ మ్మ గారి పెద్ద సుబ్బిరెడ్డి 56000 వేల రూపాయలకు దక్కించుకున్నారు, అ లాగే ధన మాలను 27000 వేల రూపాయలకు చవ్వా సుబ్బిరెడ్డి పాట పాడి దక్కించుకున్నారు, అలాగే కలశం చెంబును 2700 వేల రూపాయల కు పాట పాడి ఉప్పతి టైలర్ చలపతి పాట పాడి దక్కించుకున్నారు, చెరుకు గడలు వేలం లో 1600 వందల రూపాయల కు ఇరగదిండ్ల భాను పాట పాడి దక్కిం చుకున్నారు, మధ్యాహ్నం అన్నదానాని యత్తపు రామిరెడ్డి గారి సిద్ధయ్య ఏర్పా టు చేశారు. అలాగే వినాయక చవితికి సహకరించిన ఉభయ దాతలకు కమిటీ సభ్యులు సన్మానం చేశారు. వినాయక స్వామి ఊరేగింపు లో మహిళలు పిల్ల లు పెద్దలు రంగులు చల్లుకుంటూ టపాసులు కల్చుతూ డి జే పెట్టుకొని నృ త్యాలు వేసుకుంటూ,స్వామి వారిని తెలుగుగంగ ప్రాజెక్టు లో నిమజ్జనం కార్య క్రమాన్ని వినాయక కమిటీ నిర్వహించారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ

పెద్దమండెం ఆగష్టు 29 ప్రభాతవార్త



మండలంలోని సిద్దవరం పంచాయతీ కోటగుట్టపల్లి లోని మండల పరిషత్ ప్రా థమికోన్నత పాఠశాలను శు క్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి ఎం ఈఓ మనోహర్‌లో పరిశీలిం చారు. ఈ సందర్భంగా వా రు విద్యార్థులతో మాట్లాడు తూ తల్లికి వందనం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిడ్స్ ధరించి రావడం అ లాగే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వంటలపై ఆరా తీశారు వంటలు చాలా రుచికరంగా ఉన్నాయని నిర్వాహకులను అభినందించారు పిల్ల లకు ఇలాగే చక్కగా మెనూ ప్రకారం వంటలు చేసి పెట్టాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్సీ వెల్ఫేర్ స్పెషల్ ఆఫీసర్ కృష్ణయ్య ఎంఈఓ మనోహర్ హెచ్‌ఎం రమణ ఉపాధ్యాయులు నటరాజ ప్రజా బేగం శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ కాంగ్రెస్ పార్టీ రద్దుకు చర్యలు

- సంజాయిషీ కోరుతూ ఈసీ తాఖీదులు

గాలివీడు, ఆగస్టు 29(ప్రభాతవార్త):

గత ఆరేళ్లుగా రాయచోటి నియోజకవర్గ పరిధిలో చట్టసభకు ఎన్నికలలో పో టీ చేయని కారణంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితా నుంచి రా యలసీమ కాంగ్రెస్ పార్టీ గుర్తింపును రద్దు చేయనున్నట్లు సహాయ ఎన్నికల న మోదు అధికారి తహసీల్దార్ భాగ్యలత ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాలివీడు పట్టణంలో నివాసం ఉంటున్న పార్టీ వ్యవస్థాపులు కె.జలీల్‌బాషాకు ఇది వరకే సమాచారం అందించామన్నారు. దీనిపై సెప్టెంబర్ 8లోపు ఆంధ్రప్రదేశ్ సచివాలయం వెలగపూడిలోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి స్వయంగా వెళ్లి లిఖితపూర్వకంగా సంజాయిషీ ఇచ్చు కోవాలని సూచించారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం..



కడప కార్పొరేషన్, ఆగష్టు 29 ప్రభాతవార్త:

నగరంలోని విజయదుర్గ కాలనీలోని 4వ రోడ్డు లో శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినా యక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ఘనంగా నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు గోవిందు నాగరాజు, ఆర్ సుధాకర్, ఏసీ కొండారెడ్డి, పల్లా రాధాకృష్ణ, సిఆర్ఐ సునీల్ జయంత్, సంగినాదం ఆంజనే యులు, రామయ్య చిట్ ఫండ్స్ అధినేత రమేష్, రాజారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తిమ్మారెడ్డి సాంబశివరెడ్డి, సుబ్బన్న, గుత్తి వేణు, రఘునాథ్ నాయుడు, కాలనీ వాసుల ప్రజలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువు కట్ట వద్ద రోడ్డు ప్రమాదం

ఒంటిమిట్ట ఆగష్టు 29( ప్రభాతవార్త)



మండల కేంద్రమైన ఒంటిమిట్ట చెరువు కట్ట శ్రీ రామతీర్థం వద్ద శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం సంబంధించింది. అందిన సమా చారాల మేరకు కడపకు చెందిన శ్రీనివాసులు తన కుమార్తె లాస్య చెన్నైలో విద్య అభ్యసిస్తున్న నేప థ్యంలో ఇంటికి తీసుకుని వచ్చేందుకు చెన్నై నుం చి కడపకు కారులో వెళ్తున్న నేపథ్యంలో ఒంటిమిట్ట చెరువు కట్ట శ్రీరామతీర్థం వద్దకు వచ్చేసరికి ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న లోయలో వాహనం పడడం జ రిగింది. జరిగిన విషయాన్ని 108 సిబ్బందికి షేర్ చేయడం జరిగింది. విష యాన్ని గమనించిన 108 సిబ్బంది నాగబాబు, పైలట్ విజయ్ కుమార్ హు టాహుటిన బయలుదేరి సంఘటన స్థలానికి చేరుకొని గాయాల పాలైన వారిని తాడు సహాయంతో బయటకు తీసి మెరుగైన వైద్య చికిత్స అందించారు. ఈ ప్రమాదంలో తండ్రి శ్రీనివాసులు, కూతురు లాస్యకు స్వల్పంగా గాయాలవడం తో ఊపిరి పీల్చుకున్నారు.

## సింహ వాహనంపై శ్రీ రంగ నాథుడు

పులివెందుల, ఆగస్ట్ 29, ప్రభాత వార్త:



సింహ వాహనంపై శ్రీ రంగ నాథుడు

పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వా మి వారి నాలు పూజా బ్రహ్మోత్సవాలలో భా గంగా శుక్రవారం శ్రీ రంగనాథ స్వామి వారు సింహ వాహనంపై దర్శనం ఇచ్చారు. శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ రంగనాథ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ ఆ ధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద యం స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్ర త్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్ర సాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఈవో కొట్టే వెంకటరమణ, చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ,ధర్మకర్త మాధవాచారి ఆలయ సిబ్బంది భక్తు లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుబాషా దినోత్సవం



గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మదనపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తెలుగుభాషా ది నోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపతి బాలక్రిష్ణ మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అన్న శ్రీక్రిష్ణదేవరా యుల మాటలు అక్షర సత్యాలన్నారు. తెలుగు మాధ్యమాన్ని మళ్ళీ ప్రవేశపెట్టా లని తెలుగుబాష వల్ల విద్యార్థులకు ఎంతో గొప్ప మేలు చేకూరుతుందని తెలి పారు. తెలుగుబాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు, తెలుగు అద్యాపకులు డాక్టర్ తాళంబేడు సాయిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుబాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవ అనూహ్యమన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి సేగురెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ తెలుగుబాష మన శ్వాస వంటిందని భాష లేకపోతే సాంస్కృతి జీవనం ఉండదని మనశ్వాసకు ఎంత విలువ ఉందో భాషకు కూడా అంతే వి లువ ఉందని కొనియాడారు. అనంతరం సీనియర్ అధ్యాపకురాలు శివపార్వతి దేవితో కలసి ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అద్యాపకేతర సి బ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీవారినగర్‌లో వినాయక నిమజ్జనం

మదనపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త :



ఊరేగింపులో భక్తులు

పట్టణ సమీపంలోని శ్రీవారినగర్‌లో శుక్రవా రం వైభవంగా వినాయ క నిమజ్జనం జరిగింది. శ్రీవారినగర్‌లో భక్తుల కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో ఘనంగా ని మజ్జనం నిర్వహించా రు. ఉదయం వినాయ క విగ్రహం వద్ద ఉట్టికొ ట్టే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారి లడ్డూ వేలం పాట ని ర్వహించారు. ఈ వేలం పాటలో పెద్దలడ్డూ ముద్దలదొడ్డి శ్రీకంఠరెడ్డి, చిన్నల డ్డూ పోలీస్ నల్లపూరెడ్డిలు వేలంపాట పాడి ప్రసాదాన్ని దక్కించుకొన్నారు. అ నంతరం స్వామివారిని శ్రీవారినగర్‌లో నుంచి అనపగుట్ట మీదుగా భారీగా ఊ రేగింపు చేశారు. మహిళల జక్కీకులు, చెక్కభజనలతో భారీగా ఊరేగింపు జరి గింది. స్వామివారి ఊరేగింపు సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహిం చారు. శ్రీవారినగర్‌కు చెందిన పిల్లలు, పెద్దలు ఊరేగింపులో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పట్టణ ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షులు

మదనపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త :



ఎమ్మెల్యేను కలిసిన క్లబ్ సభ్యులు

పట్టణంలోని ప్రభు త్వ ఆఫీసర్స్ క్లబ్ నూ తనంగా ఎన్నికైన అ ధ్యక్షులు, కమిటీ స భ్యులు శుక్రవారం ఎ మ్మెల్యే షాజహాన్‌బాషా ను కలిశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేను మ ర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ ప్రజలు, క్లబ్ సమస్యలపై కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తక్షణమే సబ్‌కలెక్టర్‌తో మాట్లాడి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఫ్రీబస్సు పథకంతో నష్టపోతున్న ఆటోడ్రైవర్లను ఆదుకోవాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త :



సమస్యలపై మాట్లాడుతున్న సాంబశివ

మహిళలకు ఉచిత బస్సు పథకం పేరుతో నష్టపోతున్న ఆటో డ్రై వర్ల కుటుంబాలను ఆ దుకోవాలని ఆటో డ్రైవ ర్లకు ఇఎస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటోలకు ఎఫ్‌సి సేవలు మదనపల్లె ఆర్టీఓ కార్యాలయంలోనే చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముబారక్‌లు తెలిపారు. రాష్ట్రంలో ఈనెల 15నుంచి మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం పథకం పేరుతో నష్ట పోతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆదుకోవడానికి సెప్టెం బర్ 1న రాజంపేట పర్యటనలో సిఎం చంద్రబాబునాయుడు ముందుకు రావా లని కోరారు. చదువుకొన్న లక్షలాది మంది యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోవడంతో స్వయం ఉపాధిగా ఆటోలు, వ్యానులు, ట్యాక్సీలను ప్రైవేటు ఫైనాన్స్ నుంచి అప్పులు చేసి మారుమూల గ్రామాల నుంచి పట్టణ ప్రాంతా లకు ప్రయాణికులను తరలిస్తున్న ప్రభుత్వంకు కోట్లాదిరుపాయలు పన్నులు చె ల్లిస్తూన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేణు గోపాల్‌రెడ్డి, బాలక్రిష్ణ, నరసింహులు, ఆంజినేయులు, చంద్రశేఖర్, ఆనంద్, నాగిరెడ్డి, హుస్సేన్, అరుణ్‌కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌పై హత్యాయత్నంకు పన్నాగం

రక్షణ కల్పించాలని సిఐ కొండారెడ్డికి వినతి

లక్కిరెడ్డిపల్లె; ఆగస్టు 29, ప్రభాతవార్త



నన్ను చంపడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నా రని గ్రామస్తులు ద్వారా తెలిసిందని కుర్నూతల స ర్పంచ్ గాదిముతుక రమణయ్య పేర్కొన్నారు శు క్రవారం లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశా నన్నారు గ్రామంలో తనకు మంచి పేరు ఉన్నదాని ఇతను రెండోసారి సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. అదే గ్రామానికి చెందిన అతను సర్పంచ్ ర మణయ్యను హతమార్చాలని పన్నాగం పన్నుతున్నట్లు సమాచారం గ్రామస్తుల ద్వారా తెలిసిందని రమణయ్య వాపోయాడు. ఆతన వద్ద పిడిబాకును పె ట్టుకుని గ్రామంలోని కొంతమంది వ్యక్తుల దగ్గర సర్పంచ్ రమణయ్య ను చం పేస్తానని అన్నట్లు రెండు రోజుల క్రితం తెలిపారని, వారు సర్పంచ్ వద్దకు వెళ్లి అతను నిన్ను చంపేస్తానని బాకు పెట్టుకుని తిరుగుతున్నాడు నువ్వు జాగ్రత్తగా ఉండు అని చెప్పినట్లు రమణయ్య తెలిపారు. ఎస్సై రవీంద్ర బాబుకు ఫిర్యా దు చేసినట్లు తెలిపారు. ఎస్సై రవీంద్రబాబు వ్యక్తిని పిలిపించి స్టేషన్లో కూ ర్చోబెట్టారని సర్పంచ్ తెలిపారు. వారిపై కేసు పెట్టకుండా ఇంటికి పంపించేశా రని తనకు తన కుటుంబానికి నాగేశ్వర ద్వారా ప్రాణహాని ఉందని తనకు ల క్కిరెడ్డిపల్లె పోలీసులు రక్షణ కల్పించాలని కోరుతున్నానని తెలిపారు. ఎస్ఐ రవీంద్రబాబును వివరణ కోరగా సర్పంచ్ రమణ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## బిజెపిచే తెలుగు భాషా దినోత్సవం




(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పుష్కరించుకొని రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో తెలుగు భాషకు ఎంతగానో కృషి చేసిన గిడుగు వెంకట రామ్మూర్తి వారి చిత్రపటానికి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ "పంచదార కన్న పనస తొనల కన్న కమ్మని తేనె కన్న తెలుగు మిన్న" తెలుగు భాష అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళులు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ, రైల్వే కోడూరు అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, బిజెపి మండల కార్యదర్శి పెనిగలపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



తొండూరు, ఆగస్టు 29 ( ప్రభాతవార్త ):

పులివెందుల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు తొండూరు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో బాల్యవివాహాలపై చట్టపరమైన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి (ఇన్చార్జి) శ్రీమతి ఎస్. భార్గవి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 21 సంవత్సరాలు నిండని మగవారు, 18 సంవత్సరాలు నిండని ఆడవారు చేసుకునే వివాహం బాల్యవివాహం అవుతుందని వివరించారు. బాల్యవివాహం నిర్వహించిన వారు, ప్రోత్సహించిన వారు, సాయపడిన వారందరూ చట్టపరంగా శిక్షార్హులని చెప్పారు.తల్లిదండ్రులు లేదా సంరక్షకులు నిరోధించకపోతే వారికి కూడా జైలు శిక్ష లేదా జరిమానా విధించవచ్చని తెలిపారు. అలాగే ఆమె లైంగిక వేధింపుల నిరోధక చట్టాలు, కుటుంబ హింస నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం, వివాహాల తప్పనిసరి నమోదు చట్టం తదితర మహిళా సాధికారత చట్టాల గురించి విశదీకరించారు. ఉద్యోగ స్థలాల్లో మహిళలపై జరిగే లైంగిక వేధింపుల నుంచి రక్షణ కోసం 1997లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసులు, న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలుగు భాష మూలపురుషుడు గిడుగు రామ్మూర్తి



లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 29, ప్రభాతవార్త

తెలుగు భాషకు మూలపురుషుడు గిడుగు వెంకట రామమూర్తి అని వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ తెలుగు ఉపాధ్యాయుడు రాజశేఖర్లు పేర్కొన్నారు తెలుగు భాషా దినోత్సవం అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో గిడుగు రామ్మూర్తి మజూర్ ధ్యాన్ చంద్ సింగ్ల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రదేశంలోని వ్యవహారిక భాషా ఉద్యమానికి మూలపురుషుడు గిడుగు రామ్మూర్తి బహుభాషా శాస్త్రవేత్త చరిత్రకారుడు సంఘసంస్కర్త హేతువాది రామ్మూర్తిని కొనియాడారు ఈయన 1863 ఆగస్టులో జన్మించారు తెలుగు భాష ఉద్యమకారుడు అని కూడా అంటారు గ్రాంధిక భాషలో తెలుగు వచనాన్ని ప్రజలకు వాడకబాషగా తీసుకొచ్చిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి ధ్యాన్ చందు ఒక సుప్రసిద్ధ భారతీయ హాయ్ కి ఆటగాడు హాకీ క్రీడల్లో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ఒకడు గోల్స్ చేయడంలో మంచి ప్రతిభ కనబరిచేవాడు ధ్యాన్చంద్ అని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి చూపాలి



రామాపురం ఆగస్టు 29. ప్రభాతవార్త

విద్యార్థి దశ నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని మెప్మా పిడి మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీదేవి విద్యార్థులకు సూచించారు .శుక్రవారం మండలంలోని నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( తెలుగు) తనిఖీ చేశారు ఈ సందర్భంగాతెలుగు భాషా దినోత్సవం జాతీయ క్రీడల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలి అన్నారు .వ్యావహారిక భాషా వ్యాప్తి కోసం అహర్నిశలు కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన సేవ ఆదర్శమైనదని ఆమె కొనియాడారు. ప్రతి విద్యార్థి మాతృభాష పట్ల మక్కువతో చదవాలన్నారు అనంతరం తెలుగు భాష దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో ,క్రీడ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు ఈ సమావేశంలో మండల ఎంఈఓ 2 కృష్ణమూర్తి సిఆర్ పి ఆంజనేయమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని వుపాధ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నయ్యకు ఘనంగా కుంకుమార్చ

రాయచోటి ఆగస్టు 29 ప్రభాతవా ర్త



పట్టణంలోని హనుమాన్ స్ట్రీట్ లో చిన్నారుల ఆధ్వర్యంలో కొలువుతీరిన కన్న గణపయ్యకు శుక్రవారం ఘనంగా కుంకుమార్చన నిర్వహించారు ఈ కుంకుమార్చనకు హనుమాన్ స్ట్రీట్ లో ని భక్తాదులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు వేద పండితులు మంత్రాచరణలతో వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజులు గావించారు పూజల అనంతరం భక్తులకు వినాయక దర్శనం కల్పించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు స్వామి వారి ఆశీస్సులతో అష్టైశ్వర్యాలు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హనుమాన్ స్ట్రీట్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు చిన్నారులు పాల్గొన్నారు

# దోమల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి

బద్వేలు అర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో తోట్టిగారి పల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో , జరుగుతున్న ఖిఖిఫ్రైడే డ్రైడే ఖికా ర్యక్రమాన్ని, టి. నరసింహా రెడ్డి పరిశీలించి వైద్య సిబ్బందికి, ప్రజలకు, అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. లార్వా , ఫీవర్ సర్వే, నిర్వహించడం, తదుపరి ప్రజలకు, దోమల ద్వారా వచ్చు జ్వరాల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు . "ఫ్రైడే డ్రైడే " కార్యక్రమం వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న, లార్వా సర్వే మరియు ఫీవర్ సర్వే ను పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. తదుపరి ప్రజలను ఉద్దేశించి సబ్ యూనిట్ ఆఫీసర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు దోమ కాటుకు గురికాకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడుకోవాలని, తెలియచేసారు. తదుపరి దోమల వలన కలుగు జ్వరాలు, వాటి నివారణ, దోమల అభివృద్ధి అయ్యే ప్రాంతాలు, వాటి నివారణ పద్ధతులను తెలిపారు. తదుపరి సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ యందు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా మెదడు వాపు జ్వరము, పచ్చ జ్వరము, మొదలగునవి రాకుండా ఉండాలంటే, ముందు దోమలను మనందరమూ కలసి కృషి చేస్తేనే నియంత్రణ చేయగలమని ప్రతి కుటుంబ్నభ శుక్రవారం, ఫ్రై డే డ్రై డే, పాటిస్తే, దోమలను, గ్రుడ్డు, లార్వా, ప్యూపా, దశలోనే చంపి వేయగలుగుతామని, విద్యార్థులు చేత ర్యాలీ నిర్వహించి, ఉద్యార్థులకు,ప్రజలకు తెలియచేశారు. దోమ కాటుకు గురి అయ్యి,వచ్చే జ్వరాలవల్ల ఆర్.ఎం.పి వైద్యుల దగ్గరకు కు పోయి, ఖర్చులు పెట్టుకోవద్దని,ప్రజలకు తెలియచేసారు. డిప్యూటీ, హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, బి. యంగయ్య,ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, అందరూ కుడా, ఈ వర్షా కాల సీసన్ లో దోమలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి, ప్రజలు ఎవ్వరు కూడా దోమ కాటుకు గురి కాకుండా చూసుకోవాలని, ఎటువంటి జ్వరం వచ్చినా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, టి. జి. పల్లి, కానీ, బద్వేల్ లో వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని, వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని, హాస్పిటల్స్ లో అన్ని రకాల పరీక్షలు, మరియూ మందులు ఉచితమని, ప్రభుత్వం ఉచితముగా అందించే సేవలను అందరూ ఉపయోగించు కోవాలని, పరిసరాలు, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి వక్కరు పాటించాలని తెలియచేసారు,. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్, ఏంఎల్హెచ్పి, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పూజలు అందుకున్న వినాయకుడు



మైదుకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:

మైదుకూరు పట్టణ గ్రామాలలో ఘనంగా పూజలు అందుకున్న వినాయకుడు, పట్టణ గ్రామాలలో బుధవారం వినాయక చవితి సందర్భంగా భక్తులు వినాయక మండపాలలో కొలువుదీరిన వినాయకుడికి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రతిచోట ప్రతి మండపంలో ఘనంగా గణపతి పూజలు నిర్వహించి మహిళలు పెద్దలు పిల్లలు కోలాటం, ఉట్టి కొట్టుట, పిల్లలకు ఆటపాటలాడించి ప్రైస్ లు ఇవ్వడం జరిగింది, భజనలతో, అంగరంగ వైభవంగా బాణాసంచా, డోలు సన్నాయి తో బుధవారం, బేస్తవారం, గణపతి పాటలతో వాడ వాడల మారుమోగాయి. కొన్నిచోట్ల నాయకుల సందడితో గణపతి మండపాలు డెకరేషన్ లతో పోటీపడి విద్యుత్ అలంకరణతో భారీగా ఖర్చు చేశారు. వినాయక చవితి మండపాలలో బద్వేల్ రోడ్డు మాధవరాయ దేవస్థానం మాజీ చైర్మన్ ఆకుల క్రిష్ణయ్య వీధిలో మట్టి విగ్రహాన్ని మండపంలో పెట్టడంతో విగ్రహానికి పెద్ద ఆదరణ దక్కింది. శ్రీకృష్ణదేవరాయల సర్కిల్లో మండపంలో ఏర్పాటు చేసిన మధుర సాయి యూత్ ఆధ్వర్యంలో పలువురిని ఆకట్టుకుంది. పట్టణ పాతూరు గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహం దగ్గర నిలబెట్టిన 18 అడుగుల భారీ విగ్రహం వినాయకుడు, అమ్మవారు భారీ రూపం విగ్రహం దారి పొడవునా విగ్రహం పై నుండి డ్రోన్ ద్వారా పూలవర్షం కూడా భక్తులను ఆకట్టుకుంది. శ్రీ గణపతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్లో సామూహిక గణేష్ నిమజ్జన కార్యక్రమం మీద శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విరజానంద స్వాముల వారి ప్రసంగ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు వినాయకుడు అందరినీ ఐక్యం చేస్తూ సంఘటితంగా సామూహికంగా ఎప్పటికీ హిందువుల ఐక్యతను కలుపుతూ ఉన్నాడు అని తెలిపారు. ఇది ఇలాగే కొనసాగాలని మైదుకూరు పట్టణంలో ఏ కార్యక్రమం చేపట్టిన హిందువుల ఐక్యత చాటడం గొప్పతనం అని మాట్లాడారు. అనంతరం సమూహంగా విగ్రహాలు నిమజ్జనానికి బయలుదేరాయి. ఈ కార్యక్రమంలో శ్రీ గణపతి ఉత్సవ మహోత్సవ కమిటీ సభ్యులు కామనూరు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, పెద్దయ్య, బిజెపి నాయకులు మాచునూరు సుబ్బరాయుడు,హిందూ ఐక్యవేదిక సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దాడులు, అక్రమ కేసులు, దొంగ ఓట్లు ఎంతోకాలం కొనసాగవు

### వైఎస్సార్ సీపీ మహిళా నాయకులు



మాట్లాడుతున్న మహిళా నాయకులు

పులివెందుల, ఆగస్ట్ 29, ప్రభాత వార్త:

ప్రజాస్వామ్యంలో దాడులు అక్రమ కేసులు, దొంగ ఓట్లు ఎంతోకాలం కొనసాగవని లింగాల మండల వైఎస్సార్ సీపీ మహిళా విభాగం నాయకురాలు, మాజీ ఎంపీపీ అమృత, మాజీ సర్పంచ్ నవీన, సర్పంచ్ అనురాధ లు పేర్కొన్నారు. శుక్రవారం లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీటెక్ రవి వైకాపా వాళ్ళే షాపుపైన దాడి చేయించి, ఆ నెపం టీడీపీ వాళ్ల పైన వేస్తున్నారని మాట్లాడుతున్నాడని, ఎవరు ఎలాంటివారో నియోజకవర్గ ప్రజలందరికి తెలుసు అని ఎవరు దొంగలో, మంచి నాయకులు ఎవరో తెలుసని అన్నారు. ప్రజలను భయపడిస్తూ బతుకుతు న్నారని, దానికి మీరు చేసిన దాడులే నిదర్శనం అన్నారు జడ్పీటీసీ ఇండిపెండెంట్ అభ్యర్థి సైదాపురం సురేష్, వేముల మండలం నాయకులు వేల్పుల రాములపై దాడులు చేయించి మరలా మా నాయకులపైనే తప్పుడు కేసులు పెట్టించిన ఘనత బీటెక్ రవిది అన్నారు. పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగినట్లుగా బీటెక్ రవి వ్యవహారం ఉందన్నారు. ప్రజలకు మంచి చేసి పేరు తెచ్చుకోవాలి కానీ బయపెట్టి అక్రమాల ద్వారా కాదన్నారు. అప్రజాస్వామిక పద్దతులు ఎక్కువ కాలం కొనసాగవ న్నారు. అలాగే వైఎస్సార్సీపీ నుంచి పార్టీ మారిన విశ్వనాథరెడ్డి ఈనెల 2వ తేదీన పార్టీ మారడం జరిగిందని, కిందటి నెల 31వ తేదీన వైసీపీ వాళ్ళు ఫోన్ చేసి పార్టీ కార్యక్రమాలపై ఫోన్ చేయడం జరిగి ఉండవచ్చు అని ,దానిపై ప్రెస్ మీట్ పెట్టి బెదిరించాడని వైయస్ భాస్కర్ రెడ్డి పైన, శంకర్ రెడ్డి పైన, రాఘవరెడ్డి పైన, గంగాదరెడ్డి పైన విశ్వనాథరెడ్డి తప్పుడు కేసు పెట్టడం ఎంతవరకు సమంజస మన్నారు. విశ్వనాథరెడ్డి ఎవరి మెప్పు కోసమో మాట్లాడుతున్నాడని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ముద్దు గారి రంగమ్మ, క్రిష్టిపాటి కళావతి, రమాదేవి, బండి మునిశ్రీ, నారాయణమ్మ, వెంగమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని ఏకగ్రీవ తీర్మానం

రాజంపేట, ఆగస్టు29 ప్రభాతవార్త



రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని మున్సిపాలిటీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. శుక్రవారం రాంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో టేబుల్ అజెండగా రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని ప్రతిపాదించారు. అందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది. అనంతరం జరిగిన సమావేశంలో రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో 1కోటి 90 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో వైసిపి కౌన్సిలర్లతో తో పాటు టిడిపి కౌన్సిలర్లు కూడా పాల్గొన్నారు.

## కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మదనపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపతి బాలక్రిష్ణ మూర్తి ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ క్రీడల్లో ధ్యాన్చంద్ చేసినటువంటి సేవ చాలా గొప్పదని తెలిపారు. ఫిజికల్డైరెక్టర్ మురళీధర్రెడ్డి మాట్లాడుతూ ధ్యాన్చంద్ జయంతిని పురష్కరించుకొని ప్రతి ఏడాది ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒలింపిక్స్లో హాకీలో భారతదేశం సాధించిన మెడల్స్ స్వర్ణపతకాలు మరే దేశం సాధించలేదని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఏదో ఒక క్రీడల్లో ప్రవేశించి ప్రావిణ్యాన్ని సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్న అధికారి సేగు రెడ్డప్పరెడ్డి, డాక్టర్ తాలంబేడు సాయిశంకర్రెడ్డి, రమణ, శివపార్వతిదేవి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న బిక్కిపాటి ప్రసాద్

పీలేరు ఆగస్టు 29 ప్రభాతవార్త:

తెలుగు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులని వక్తలు తెలిపారు. తెలుగు భాషా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రేమరాణి అధ్యక్షతన గిడుగు రామమూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా ఆచరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు విద్వాన్ బిక్కిపాటి ప్రసాద్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు వ్యవహారిక భాషా ఉద్యమానికి వేసిన మొదటి అడుగని, తెలుగు భాష మృత భాష కాదని, అమృత భాషని చాటిచెప్పిన యుగవైతాళికులని, తెలుగు మాట్లాడుదాం తెలుగు పాట పాడుదామని, దేశభాషలందులెస్స తెలుగేనని, తెలుగు కవులు రచించిన గొప్ప నీతి పద్యాలను పాడి విద్యార్థులను తరింపజేశారు. అలాగే విశ్రాంత హెచ్ఎం సరస్వతి శ్రీరాములురాజు, తెలుగు భాషా సమితి అధ్యక్షులు జలకనూరి మురళీధర్ రాజు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులు తెలుగు తరగతిలో తెలుగులోనే మాట్లాడాలని, పవిత్రమైన తల్లిదండ్రులను అమ్మ నాన్న అని సంబోధించాలని, అనేక పద్యాలతో కవితలతో తెలుగు భాష గొప్పదనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు దామోదర్ రాజు, మెయిన్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు నరసింహులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు నాగవేణి, ఉపాధ్యాయులు ఎర్రయ్య, రమణ, రమణా రెడ్డి, భారతి, బాలాజీ నాయక్, విద్యార్థులు, తల్లిదండ్రులు, తెలుగు భాషాభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవం

కె.వి.పల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త :

పీలేరు మండలం, వేపులబైలు పంచాయితీ, జంగంపల్లిలో తెలుగు భాష జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. గంగాధరం మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగు భాష కోసం చేసిన సేవలకు గుర్తింపుగా 1966 ఆగస్టు 29న ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని, భారతదేశంలో తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్య నాలుగో స్థానంలోను, ప్రపంచ భాషలలో 15వ స్థానంలో ఉందని అన్నారు. 2008వ సంవత్సరంలో తెలుగు భాషకు భారత ప్రభుత్వం ప్రాచీన భాష హోదా ఇవ్వడం జరిగిందని, శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాష అభివృద్ధి కోసం కృషి చేశారని దేశభాషలందు తెలుగు లెస్స అని అలాగే అష్ట దిగ్గజాలు అనే కవులను పోషించి తెలుగు భాష అభివృద్ధికి గణనీయంగా కృషి చేశారని గుర్తు చేశారు. అలాగే తెలుగు భాష ఉపాధ్యాయులు అశోక్ కుమార్ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి సేవలను కొనియాడారు, తెలుగు భాష యొక్క ఆవశ్యకతను, తెలుగు భాషను కాపాడుకోవాల్సిన ఆవసరాన్ని తెలియజేశారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు సురేంద్రనాథ్ మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద జన్మదినాన్ని పురస్కరించుకొని ఇదే రోజున జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని ఈయన హాకీలో దాదాపు 400 గోల్స్ చేయడమే కాకుండా ఒలంపిక్స్ లో భారతదేశానికి మూడుసార్లు స్వర్ణం సాధించడంలో విశేష కృషి చేయడం జరిగిందని, వారి సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం పద్మ విభూషణ బిరుదుతో సత్కరించడం జరిగిందని, కావున పిల్లలు కూడా మంచి దేహదారుద్యము, ఆరోగ్యము, క్రీడా స్ఫూర్తి, జాతీయ సమైక్యత కోసం పాటుపడాలని దానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షరీఫ్, లక్ష్మీదేవి, రామమూర్తి, రమణయ్య, ఆనందరాజు, ఫరూఖ్, విద్యార్థులు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులు ధరించి హాజరయ్యారు.



భాషా దినోత్సవం కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు

## విద్యార్థుల సంక్షేమం మానసిక ఆరోగ్యం జీవించే హక్కులో భాగమే

### (మార్గదర్శకాలను జారీ చేసిన సుప్రీం కోర్టు)

బద్వేలు అర్బన్, ఆగష్టు 29 ప్రభాతవార్త :

విద్య అనేది విద్యార్థికి విముక్తి కలిగించడానికి ఉద్దేశించబడిందే కానీ భారం కాకూడదు, దాని నిజమైన విజయం ర్యాంకింగ్లు లేదా గ్రేడ్లలో ఉండకూడదు, గౌరవం, విశ్వాసం, లక్ష్యంతో జీవించే సమగ్రమైన ఎదుగుదలలో అది ఉంటుంది అని సర్వోన్నత న్యాయ స్థానం వ్యాఖ్యానించింది. అయితే సమకాలీన విద్యా వ్యవస్థ, ముఖ్యంగా పోటీ పరీక్షల సందర్భంలో విద్యార్థులను నిరంతర మానసిక ఒత్తిడికి గురి చేస్తుంది. నేర్చుకోవడంలోని ఆనందం ర్యాంకింగ్లు, ఫలితాలు, నిరంతర పని తీరు అంచనాలపై ఆందోళనలతో కప్పివేయబడుతుందని కోర్టు పేర్కొంది. విద్యార్థులు, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ ఆసక్తి కంటే తలలూపడాన్ని అవగాహన కంటే ఫలితాన్ని, సంక్షేమం కంటే ఓర్పును మెచ్చుకొని ప్రోత్సహించే ఒక వలయంలో చిక్కుకుంటారని విచారం వ్యక్తం చేసింది. ఈ ఉదాహరణలో జీవితం పరీక్షల పరంపరగా మారుతుందని, వైఫల్యాన్ని ఎదుగుదలలో భాగంగా కాకుండా వినాశకరమైన ముగింపుగా చూస్తారని, పనితీరు కొలమానాలు పోటీ సంస్థాగత కఠినత్వంతో నడిచే వ్యవస్థలో విద్యార్థులు తరచుగా అపారమైన మానసిక ఒత్తిడికి గురవుతారని, ముఖ్యంగా పెద్ద కోర్సులకు జరిగే పోటీ పరీక్షల వాతావరణంలో మరింత ఒత్తిడికి గురవుతారని కూడా కోర్టు అభిప్రాయపడింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-21 ప్రకారం మానసిక ఆరోగ్యం జీవించే హక్కులో అంతర్భాగమని, అంటే కేవలం ఒక ప్రాణిగా ఉనికిలో ఉండటం కాదని, గౌరవం, స్వయం ప్రతిపత్తి, శ్రేయస్సుతో కూడిన జీవితం అని ఈ కోర్టు గతంలో అనేక సందర్భాలలో నొక్కి చెప్పింది. మానసిక ఆరోగ్యం ఈ దార్శనికతకు కేంద్ర బిందువు శతృఘ్న చౌహాన్ ఎదిరి యూనియన్ ఆఫ్ ఇండియా మరియు నవతేజ్ సింగ్ జోహార్ ఎదిరి యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో ఈ కోర్టు మానసిక సంతులనం, మానసిక స్వయం ప్రతిపత్తి, అవమానాల నుండి విముక్తి అనేవి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-21 ప్రకారం మానవ గౌరవం యొక్క ముఖ్యమైన అంశాలుగా గుర్తించింది. హక్కుల ఆధారిత చట్టమైన మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్-2017 అనుసరించి ప్రతి వ్యక్తి మానసిక ఆరోగ్య సంరక్షణను పొందే హక్కును, మానసిక ఆరోగ్య కేంద్రాలలో అమానవీయమైన లేదా అవమానకరమైన చికిత్సల నుండి రక్షణ పొందే హక్కును కల్పించింది. తద్వారా ఈ చట్టం రాజ్యాంగ నిర్దేశాన్ని మరింత బలోపేతం చేసింది. మానసిక ఆరోగ్య చట్టంలోని సెక్షన్-18 అందరికీ మానసిక ఆరోగ్య సేవలకు హామీ ఇస్తుంది. చట్టంలోని సెక్షన్-115 ఆత్మహత్యా యత్నాన్ని నేరపూరిత చర్యగా భావింపకూడదని స్పష్టం చేసింది. అలాంటి వారికి సంరక్షణ కల్పించాల్సిన అవసరాన్ని గుర్తిస్తుంది. శిక్షించడం కన్నా వారికి మద్దతు అందించాలని సూచిస్తుంది. మానసిక ఆరోగ్య సంరక్షణను నిర్ధారించడంలో భారత దేశం యొక్క బాధ్యతను నొక్కి చెప్పడానికి కోర్టు ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ ఒడంబడికలను కూడా ప్రస్తావించింది. రాజ్యాంగ మరియు అంతర్జాతీయ బాధ్యతలు ఉన్నప్పటికీ విద్యా సంస్థలు మరియు కోచింగ్ కేంద్రాలలో విద్యార్థుల ఆత్మహత్యల నివరణకు ఏకీకృత, ఆచరణాత్మకమైన చట్ట పరమైన చట్రం లేకపోవడాన్ని కోర్టు వేలెత్తి చూపింది. తగిన చట్టం రూపొందించబడే వరకూ విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడటానికి దేశ వ్యాప్తంగా అమలు చేసేందుకు 15 ముఖ్యమైన మార్గదర్శకాలను జారీ చేస్తూ మానసిక ఆరోగ్య హక్కు, జీవించే హక్కు మరియు గౌరవప్రదంగా జీవించడమనే ప్రాథమిక హక్కు (ఆర్టికల్-21) లో అంతర్భాగమేనని విద్యార్థుల మానసిక సంక్షేమాన్ని నిర్ధారించడానికి మార్గదర్శకాల సమితిని జారీ చేస్తూ కోచింగ్ సెంటర్లు, విద్యా సంస్థలు, విషపూరితమైన ర్యాంకులు ఫలితాల సంస్కృతిని పోషించడాన్ని విమర్శిస్తూ మానసిక శ్రేయస్సు జీవించే హక్కులో విడదీయరాని భాగం అని న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేస్తూ మార్గదర్శకాలను సర్వోన్నత న్యాయ స్థానం జారీ చేసింది. (సుఖ్దేబ్ సహ ఎదిరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ఇతరులు, క్రిమినల్ అప్పీల్ అరైజింగ్ అవుట్ ఆఫ్ ఎస్ఎల్పి (సిఆర్ఎల్) నెం.6378/2024)

## అంగన్వాడీ వర్కర్లకు సిడిపిఓ దిశా నిర్దేశం



పెద్దమండెం ఆగస్టు 29 ప్రభాతవార్త

మండలంలోని మూడు సెక్టార్లకు స్థానిక వెలుగు కార్యాలయంలో సిడిపిఓ సుజాత దిశా నిర్దేశం చేశారు. చైల్డ్ ఉమెన్లకు హెల్ప్లైన్లను ఏర్పాటు చేయాలన్నారు మండలంలో బాల్య వివాహాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు రోజువారి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలన్నారు అలాగే పిల్లలకు గర్భవతులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు అంగన్వాడి సెంటర్లలో సమయపాలన పాటించి విద్యను అందించాలన్నారు ఆటపాటలతో ఆలరించి విద్యార్థులకు విద్యను అందించాలన్నారు మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు నౌజియా బేగం నాగలక్ష్మి, 3 సెక్టార్ల కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు భాష అమ్మ వంటిది



గాలివీడు, ఆగస్టు 29(ప్రభాతవార్త):

తెలుగు భాష అమ్మ వంటదని, అలాంటి భాషను మరువకూడదని ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ జాఫర్హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి తెలుగు భాషాభివృదిదకి వారు అందించిన సేవలను గుర్తుకు చేసుకుంటూ ఆయన జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం అలాగే హాకీ క్రీడల్లో భారత కీర్తిపతాకను ఎగురవేసిన మేజర్ ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా వారి సేవలకు గుర్తుగా ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వ్యాసరచన, క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు బుక్కపట్నం రవీంద్రబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు గంగరాజు, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం కొరకు ఏర్పాట్లు

ఓబులవారిపల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త



మండల పరిధిలోని 22 పంచాయతీలలోను దాదాపు 151 వినాయక. బొమ్మలకు సంబంధించి అదే కాకుండా రైల్వే కోడూరు నియోజకవర్గంలో నుంచి పోలు మండలాల నుంచి ఓబులవారిపల్లి మండలం మంగంపేట వద్ద ఉన్న గోవిందమ్మ కుంట లో వినాయక బొమ్మలు నిమజ్జనం చేసేందుకు ఓబులవారిపల్లి పోలీసులు ఎస్సై మహేష్ రైల్వే కోడూరు సిఐ వెంకటేశ్వర్లు అన్ని ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణాన్ని కల్పించారు మంగంపేట అధికారుల సహకారంతో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించి అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పిల్లలు స్త్రీలు రాకుండా ఎక్కువగా అలజడి లేకుండా పోలీస్ బందోబస్తు భద్రత కల్పించి ప్రశాంతంగా వినాయక బొమ్మలు నిమజ్జనం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి పోలీస్ సిబ్బంది మంగంపేట ఏపీఎండిసి ఎస్సై శివకుమార్. మరియు అన్ని మండలాల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.